# భక్తి శ్రద్ధలతో నాగులచవితి

ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి

పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

నాగబంద పాల కావడితో దీక్షా స్వాముల మొక్కులు



5 లో


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 6 | నవంబర్ | 2024 | పేజీలు : 18




# 2050 - విజన్‌తో వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం

యుద్ధప్రాతిపదికన వరంగల్ ఎయిర్ పోర్ట్ పనులు

రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 5: గొప్ప చారిత్రిక నేపథ్యం ఉన్న వరంగల్ నగర అభివృద్ధికి భవిష్యత్ అవస రాలకు అనుగుణంగా 2050 జనాభాను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ తుది దశకు చేరుకుందని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ ప్లాన్ ను విడుదల చేస్తారని రెవెన్యూ, హౌసింగ్, సమా చార పౌరసంబంధాలు , వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ని ఎమ్ .సి.హెచ్ .ఆర్.డీ లో వరంగల్, హన్మకొండ జిల్లాల మిగతా 2లో..

# ఘనంగా సూర్య పత్రిక సంబరాలు

మహబూబాబాద్ లో సూర్య పత్రిక 18 వ వార్షికోత్సవ వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షుడు శ్రీనివాస్



2 లో

# చేప పిల్లల వాహనాలను వెనక్కి పంపిన మత్స్యకారులు



2 లో

## తెలంగాణలో కొనసాగుతున్న కాంగ్రెస్ అరాచక పాలన

బిల్లును చెల్లించకుండా సర్పంచుల పై అణచివేత ధోరణి సరికాదు

ఎమ్మెల్సీ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి



8 లో

# 2050- విజన్‌తో వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం

మొదటి పేజీ తరువాయి..

అభివృద్ధి కార్యక్రమాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో నూతన మాస్టర్ ప్లాన్ , వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్, భద్రకాళి టెంపుల్ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మెగా టెక్స్టైల్ పార్క్, మామునూరు ఎయిర్పోర్ట్, ఎకో టూరిజం తదితర అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరచాలన్న కృతనిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్ ను తమ ప్రభుత్వం కొలిక్కి తీసుక వచ్చిందని తెలిపారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్కు అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 41 కిలోమీటర్ల పరిధి ఉన్న వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశల్లో చేపట్టాలని మొదటి దశలో 20 కిలో మీటర్లు, రెండవ దశలో 11 కిలోమీటర్లు, మూడవ దశలో 9 కిలోమీటర్లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలో మరెక్కడా ఎయిర్పోర్ట్ లేదని వరంగల్ జిల్లాలో ఎయిర్ పోర్ట్ రాబోతోందని, వీలైనంత త్వరగా ఎయిర్పోర్ట్ పనులను ప్రారంభించి ఏడాదిలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుక రావడానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 382 ఎకరాల పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువులో పేరుకుపోయిన పూడికను తీయాలని , ఇందుకు సంబంధించిన పనులను నేటినుంచి మొదలు పెట్టాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండ చెరువును ఖాళీ చేయాలని అధికారులకు సూచించారు . చెరువు 40 శాతం గుర్రపు డెక్కతో నిండిపోయిందన్నారు. మెగా టెక్స్ టైల్ పార్క్ లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్పని సరిగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్రెడ్డి, కె.నాగరాజు, నాయిని రాజేందర్ , సిఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి, ఎం.ఎ.యూ.డి. ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, రోడ్లు , భవనాల కార్యదర్శి హరిచందన, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద, పి. ప్రావీణ్య, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## చేప పిల్లల వాహనాలను వెనక్కి పంపిన మత్స్యకారులు



గణపురం నవంబర్05 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలానికి వచ్చిన చేప పిల్లల విత్తనాల వాహనాలను మంగళవారం మండలంలోని మత్స్యకారులు వెనక్కి పంపించారు.మూడు నెలల ఆలస్యంగా సీడ్ పంపిణీ చేయడంతో పాటు చిన్న సైజు చేప పిల్లల విత్తనాలు రావడంతో మత్స్యకారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వం మూడు రకాల చేప విత్తనాలను పంపిణీ చేయాల్సి ఉండగా కేవలం ఒక్క రకం మాత్రమే రావడంతో పాటు తక్కువ సైజు ఉండడం వల్ల మాకు ఈ చేప పిల్లల విత్తనాలు అవసరం లేదని వెనక్కి పంపి నిరసన తెలిపారు.

## ఘనంగా సూర్య పత్రిక సంబరాలు

**మహబూబాబాద్ లో సూర్య పత్రిక 18 వ వార్షికోత్సవ వేడుకలు**

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షుడు శ్రీనివాస్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 5,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సూర్య జిల్లా రిపోర్టర్ లు కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సూర్య దిన పత్రిక 18వ వార్షికోత్సవ వేడుకలను సూర్య ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ పురుషోత్తం, సూర్య జిల్లా స్టాఫర్ సత్తార్ పాషా ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా డిపిఆర్ఓ రాంజేంద్ర ప్రసాద్, టీయూడబ్ల్యూ జె (ఐజేయూ) అధ్యక్ష, కార్యదర్శులు చిత్తనూరి శ్రీనివాస్, గాడిపల్లి శ్రీహరి లు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి సూర్య జర్నలిస్టుల కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17 సంవత్సరాలు పూర్తి చేసుకొని 18 వ సంవత్సరం లో అడుగుపెడుతున్న సూర్య పత్రిక దినదినాభివృద్ధి చెందుతూ అధికారుల,ప్రజల మన్ననలను పొందిందన్నారు.సూర్య జర్నలిస్టుల కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సత్తార్ పాషా, జిల్లాలోని వివిధ మండలాల జర్నలిస్టులు వెంకన్న, యాకుబ్ అలీ,నాగేంద్ర ప్రసాద్,రాంపెల్లి రమేష్, మహేష్, సాయి, శ్రీశైలం,రఫీ, వెంకటేస్వర్లు, కృష్ణ, జనార్ధన్,మలోత్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దు

### ఎఫ్ఏక్యూ ప్రమాణాలు పాటించాలి

### జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 5 (మేజర్ న్యూస్): సరైన తేమ శాతం (17% కన్నా తక్కువ) తో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ టీ. వినయ్ క్రిష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఖరీఫ్ 2024 – 25 సీజన్ కి సంబంధించిన ధాన్యం కొనుగోలులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన టీ. వినయ్ కృష్ణారెడ్డి ములుగు జిల్లాలోని చల్వాయి పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయవలసిన త్రాగు నీరు, టాయిలెట్లు, ఇతర సదుపాయాలపై రైతుల నుండి ధాన్యం కొనుగోలు, ధాన్యం డబ్బుల చెల్లింపులు మొదలైన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. దొడ్డు రకం సన్నరకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని గన్ని బ్యాగులలో తూకం వేసే కుప్పలన్నింటిని ఆరబెట్టి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రత్యేక అధికారి వినయ్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కు సంబంధించి జిల్లా అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలులో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఎఫ్ఏక్యూ ప్రమాణాలను పాటించి ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలుకి సంబంధించి గన్ని బస్తాలు పంపించడం, ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయడం, సన్న దాన్యానికి బోనస్ చెల్లింపులు మొదలగు చర్యల గురించి పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని సూచించారు.అనంతరం జిల్లా కు విచ్చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ టీ. వినయ్ క్రిష్ణారెడ్డి కు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పూల మొక్కను





అందచేసి స్వాగతం పలికారు. వారితో సమావేశమై ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధాన్యం అన్లోడ్ సమస్యలు, హమాలీలు, లారీల సమస్యల పై కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమములో ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, డిసిఎస్ ఓ షా ఫైజుల్ హుస్సేనీ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## కాటమయ ఉత్సవాలకు

## 25 వేల రూపాయల విరాళం

గీసుగొండ నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని వంచనగిరి,శాయంపేట గ్రామంలో ఈ నెల11వతేది నుండి13వ తేది వరకు జరిగే కాటమయ ఉత్సవాలకు జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలా కిషోర్ రెడ్డి 25వేల రూపాయలు విరాళం ప్రకటించారు. అట్టి విరాళాన్ని అల్లం మర్రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజకుమార్ గౌడ సంఘం పెద్దలకు అందచేశారు.ఈ కార్యక్రమంలో వంచనగిరి, శాయంపేట గౌడ సంఘం అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ ,తండా చంద్రమౌళి గౌడ్, తాళ్ల పెల్లి కుమారస్వామి,వేణు , అనిల్, సుధాకర్,నాయకులు దాడి శివ, జూలూరు రమేష్,మాదాసి రాంబాబు, కందికొండ రాజ్ కుమార్ ,చాపర్తి కనకయ్య,ఎంబాడి పరమేష్ ,ఎంబాడి రాము ,కాయిత అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

## కులగణనను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు వజ్ర రాజు



గీసుగొండ నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వం అధి కారికంగా చేపట్టనున్న బీసీ కులగణన, జనగ నను మండల ప్రజలు విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు వజ్ర రాజు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి బీసీ కులాల డిమాండ్ ను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి గీసుగొండ మండల బీసీ కులాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.రాజకీయంగా, ఆర్థికంగా,సామాజికంగా కుల గణన బీసీ కులాలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.

# సామాజిక సేవలో మేము సైతం

### బాల్య మిత్రునికి కుట్టు మిషన్ బహుకరణ

### 1980 పదవ తరగతి పూర్వ విద్యార్థులు

ఆత్మకూరు, నవంబర్ 05, (సూర్య న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనేర్చిన 1980 పదవ తరగతికి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు , ప్రభుత్వ, ప్రైవేటు , వివిధ వ్యాపార రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు, తన బాల్య మిత్రులకు ప్రతి సంవత్సరం సామాజిక సేవలో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి ఆదుకుంటూ మేమున్నామంటూ భరోసా ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ నజీర్ పదవ తరగతి వరకు చదువుకొని కుట్టు మిషన్ ద్వారా టైలర్ వృత్తిలో కొనసాగుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కాగా బాల్య మిత్రునికి నూతనంగా వచ్చిన మోడల్స్ లో కొత్త కుట్టు మిషన్ ను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆత్మకూర్ శివాలయ పునః ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని నజీర్ కు కుట్టు మిషన్ ను బహుకరించామని తెలిపారు.దీంతో బహుమానం స్వీకరించిన నజీర్ తన పట్ల తన బాల్యమిత్రులు చూపిన ఔదార్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే మల్లారెడ్డి, ఆర్ సురేందర్ రెడ్డి, ఎన్నారై డి



ఈశ్వర్, ఏన్ లింగారెడ్డి, ఎన్ రవీందర్, రమేష్, ఆర్ జయపాల్ రెడ్డి, యు ప్రభాకర్, వీరారెడ్డి, ఉప్పునూతుల శంకర్ జీ, ఏం రాజేందర్, ఆర్ సాంబార్ రెడ్డి, దేవేంద్ర చారి, బీరం రమాదేవి, జంగా సంధ్యారాణి, భారతి, తదితరులు పాల్గొన్నారు.

### కోట గుళ్ళు, ఆంజనేయస్వామి దేవాలయాల్లో

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

### నాగేంద్ర స్వామి వద్ద ప్రత్యేక పూజలు

### భారీగా తరలివచ్చిన మహిళలు

గణపురం నవంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణపురం





మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు, గణప సముద్రం సరస్సు కట్టపై కొలువైన దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో నాగేంద్ర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల ప్రాంగణంలో ఉన్న నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పుట్టలో పాలు పోసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా తులసి మారేడు ఉసిరి మేడి తెల్ల జిల్లేడు చెట్ల వద్ద కార్తీక దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు, కోటగుళ్ళ అర్చకులు జూలపల్లి నాగరాజు లు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.

## సేవాలాల్ సేన వెంకటాపూర్ మండల అధ్యక్షుడిగా జాటోత్ గణేష్



వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 5: సేవాలాల్ సేన వెంకటాపూర్ మండల అధ్యక్షుడిగా జాటోత్ గణేష్ ఎన్నికయ్యారు.ములుగు జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన ములుగు జిల్లా కార్యాలయంలో సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు ములుగు జిల్లా ఇంచార్జి పోరిక రాహుల్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం అత్యవసర సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవలాల్ సేన విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య జంపన్న హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా సంతోష్ నాయక్ మాట్లాడుతూ యావత్ దేశంలోనే బంజారాలు ఒకే భాష మాట్లాడే గోరుబోలిని 8వ షెడ్యూల్ లో చేర్చాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వేల పేరుతో నిర్వహిస్తున్న కుల గణన సర్వేకు అందరూ మీ యొక్క(గోర్బోలిని) మాతృభాషగా పేర్కొనాలని క్రమ సంఖ్య 10లో మాతృభాష గోర్ బోలి అని రాయాలని యావత్ బంజారా ప్రజలనుకోరారు. సేవాలాల్ సేన వెంకటాపూర్ మండల అధ్యక్షుడిగా జాటోత్ గణేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి,ములుగు జిల్లా కమిటికి కృతజ్ఞతలు తెలిపారు.నాపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినందుకు ఏ చిన్న సమస్య వచ్చినా జాతి పట్ల నేనున్నానని పేర్కొన్నారు.

## మొగుళ్ళ పల్లి పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్ల పల్లి నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): మొగుళ్ళపల్లి మండల కేంద్రములో ముదిరాజ్ ల కులస్థులు అందరూ కలిసి అంగ రంగ వైభవంగా,కన్ను ల పండుగగా నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా ఉత్సవ కార్యక్రమలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూముదిరాజుల కుల దైవం శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు.పెద్దమ్మతల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు...పెద్దమ్మతల్లి ఆశీస్సులు తో గత పది సంవత్సరాలు మంచి వర్షాలు కురిసి, మంచి పంటలు పండాయన్నారు.రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి అన్ని కులాల వృత్తులను గౌరవిస్తూ కులవృత్తులను వివిధ రకాల పథకాలను ప్రారంభించి ప్రోత్సహించారన్నారు.కేసీఆర్ నిర్మించిన అనేక ప్రాజెక్టుల వల్ల చెరువుల్లో సమృద్ధిగా నీరు ఉండటంతో కేసీఆర్ ముదిరాజుల కొరకు ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసి సంక్షేమం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. నా వంతు సహాయంగా నాడు పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణంలో భాగంగా ఆలయం పై భాగం నుండి విద్యుత్ తీగలు పోతున్నాయి.. వాటిని కొంచెం పక్కకి జరపాల్సిన అవసరం ఉంది అని ఆలయ కమిటీ వారు నన్ను సంప్రదించగా వెంటనే నా సిడిపి నిధుల నుండి మంజూరు చేయడం జరిగింది, అదే విధంగా భక్తుల సౌకర్యార్థం బోర్ వేయించడం జరిగింది అని అన్నారు.. ఇంతటి మహాకార్యాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజి మండల అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి, మాజీ జెడ్పీటిసి జోరుకసదయ్య, చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్, వెంకట్ రెడ్డి, గడ్డం రాజు, ముడుపు రవీందర్, అరకొౌతపు అన్నారెడ్డి,మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే

# ధాన్యాన్ని రైతులు విక్రయించాలి



### దళారులను రైతులు నమ్మి మోసపోవద్దు

వర్షన్నపేట నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ టీ. వినయ్ క్రిష్ణారెడ్డి ఐఏఎస్ వర్షన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ టీ. వినయ్ క్రిష్ణారెడ్డి ఐఏఎస్ పరిశీలించారు. సరైన తేమ శాతం (17% కన్నా తక్కువ) తో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని తెలిపారు ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. తూకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులకు నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయవలసిన త్రాగు నీరు, టాయిలెట్లు మరియు ఇతర సదుపాయాలపై మరియు రైతుల నుండి ధాన్యం కొనుగోలు మరియు ధాన్యం డబ్బుల చెల్లింపులు మొదలైన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. దొడ్డు రకం, సన్నరకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యం



కొనుగోలు ప్రత్యేక అధికారి వినయ్ క్రిష్ణారెడ్డి ధాన్యం కొనుగోలు కు సంబంధించి జిల్లా అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో డిఆర్డీఓ కౌసల్యాదేవి, డి సి ఎస్ ఓ కిష్టయ్య, , పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, పాల్గొన్నారు.

# సమాజ సేవను మరింత విస్తృత పరుచుదాం

### ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్రాంత వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీ ఎన్నిక

గోవిందరావుపేట, నవంబర్ 5 (మేజర్ న్యూస్ సూర్య) : సమాజ సేవను మరింత విస్తృతపరిచేందుకు ఓపిక ఉన్నంతవరకు కృషి చేద్దామని వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నేతలు స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని లక్నవరం సమీపంలో గల విరించి రిసార్ట్లో ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్రాంతి వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు బలరాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించుకున్నారు. ఈ సమావేశం అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రోజునాల అనూప్ కుమార్, కార్యదర్శిగా కన్నెబోయిన సారయ్య, కోశాధికారిగా ఎన్ రాజయ్య





లతోపాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ చివరి మజిలీలో ఓపిక ఉన్నంతవరకు సమాజ సేవకు మన జీవితాలు అంకితం కావాలని, ఎంతో మందిని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన సంతృప్తి ఎప్పటికీ మిగులుతుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి వెంకటేశ్వర్లు, తోట సాంబయ్య, రమేష్ రెడ్డి, దశరథం, విజయ్ కుమార్ రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీరామ్ రెడ్డి, చేరాలు, మల్లికార్జున్, సుధీర్ బాబు తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో నాగులచవితి

గీసుగొండ నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): నాగుల చవితి వేడుకలు ఊకల్ హవేలీ గ్రామంలోని ప్రసిద్ధమైన నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.మహిళలు పుట్టలో పాలు పోసి,వెండి పడిగెలు సమర్పించి పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల సుదర్శనా చార్యులు,శ్రీ హర్షలు పలు రకాల పుష్పాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అర్చకులు సుదర్శనా చార్యులు మాట్లాడుతూ నాగులచవితి వేడుకలు వల్లి దేవ సేన నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి





ఆలయంలో అంగరంగ వైభవంగా జరిగిందని అన్నారు.ఉదయం నుంచి స్వామివారికి పంచామృత అభిషేకం,పలు రకాల అభిషేకాలు, అర్చనలు,పూజలు నిర్వహించినట్లు తెలిపారు.నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దీక్షా స్వాములు నాగబంద పాల కావడితో ఆలయంలో దీక్షా విరమణ చేసినట్లు పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ పనుల మీద పొలాల వద్దకు వెళ్ళినప్పుడు సర్ప కాటుకు గురికాకుండా పుట్టలో పాలు పోసి నాగేంద్ర స్వామికి మొక్కులు చెల్లిస్తుంటారని తెలిపారు.జిల్లా నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారని పేర్కొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సాకర్యాలు కల్పించినట్లు ఆలయ చైర్మన్ బాబురావు తెలిపారు.







## మండలంలో ఘనంగా

## నాగులచవితి వేడుకలు



శాయంపేట, నవంబర్ 5, ( సూర్య న్యూస్) : మండల కేంద్రం తోపాటు 23 గ్రామాలలో మంగళవారం నాగుల పంచమి వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయాలలోని పుట్టలో పాలు పోసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రలోని శ్రీ శివ మార్కండేయ వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో మరియు శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ ఆవరణలో గల నాగేంద్రస్వామి మందిరంలో మహిళలు పుట్టలో పాలు పోసి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ అర్చకులు మార్త రాజ్ కుమార్, ఆరుట్ల కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని తహరాపూర్ గ్రామంలోని శ్రీ శివ నాగాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు పుట్టను తీరొక్క పూలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు బాసాని సూర్య ప్రకాష్, సామల బిక్షపతి,మహిళలు పాల్గొన్నారు.

## ప్రస్తుత రాజకీయాలపై

## కార్పొరేట్ శక్తుల ప్రమాదం



శాయంపేట, నవంబర్ 5, ( సూర్య న్యూస్ ) : ఈనెల 7 న జరిగే ప్రస్తుత రాజకీయాల పై కార్పొరేట్ శక్తుల ప్రమాదం అనే అంశం మీద వామపక్ష కమ్యూనిస్టుల కర్తవ్యం జాతీయ సెమినార్ కు సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం మండలంలోని వసంతాపూర్ గ్రామంలో ఎంసిపిఐ (యు) మండల కార్యదర్శి ఎండి ఉస్మాన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని భాగ్ లింగంపల్లి, సుందరయ్య భవన్లో జరిగే జాతీయ సెమినార్ కు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఎండి ఆశ్రఫ్, మోగిడే రవీందర్, లడే కిషన్, జవ్వాజి నరసయ్య, రాజిరెడ్డి, సర్దార్, భుజంగరావు, సురేష్ పాల్గొన్నారు.

# ఉద్యోగులందరు ఐకమత్యముగా ఉండి సమస్యలు సాధించుకోవచ్చు



### -గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్5,మేజర్ న్యూస్ (సూర్య): ఉద్యోగు లందరూ ఐకమత్యముగా ఉన్నప్పుడే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలు సాధించుకోవచ్చని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ కార్యవర్గము ఎన్నికలు డి ఆర్ఎస్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 33 జిల్లాలలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో సామరస్య పూర్వకంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరినీ అభినందించారు. ముఖ్యమంత్రి తో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మార్చి నెల వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనందున మార్చి నెల వరకు ఉద్యోగులు అర్థం చేసుకోవాలని సూచించడం తో ఉద్యోగుల సమస్యలపై మార్చి నెల వరకు వేచి చూడాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఉద్యోగుల సమస్యల పైన రాజీలేని పోరాటం చేసేందుకు వేనకంజ వేసేది లేదని ఆయన పేర్కొన్నారు. కార్యవర్గ ఎన్నికలలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా మహ్మద్ రఫీక్ కార్యదర్శిగా కొప్పు ప్రసాద్ అసోసియేట్ ప్రెసిడెంట్ గా వేల్పుల శ్రీనివాస్, కోశాధికారిగా రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ జగదీశ్వర్ వేముల సురేష్, కృష్ణవేణి, జాయింట్ సెక్రటరీగా సదానందం, తిరుపతిరెడ్డి, డాక్టర్ ప్రియదర్శిని, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సోములాల్, పబ్లిసిటీ సెక్రటరీగా రాజేంద్రప్రసాద్, ఆఫీస్



సెక్రటరీగా గణేష్, కల్చరల్ సెక్రటరీగా సంజీవ, స్పోరట్స్ అండ్ గేమ్ సెక్రటరీగా మున్వర్ బేగ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు గా వీరన్న, శ్రీనివాస్, అప్సర్ భాష, జ్యోత్స్న ఎన్నికయ్యారు.సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్, కోశాధికారి ఉపేందర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ మోహన్ రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, ఎన్నికల అధికారులు వేలాద్రి రాకేష్ రెడ్డి, కిరణ్ మహబూబాద్ ఎమ్మార్వో భగవాన్ రెడ్డి డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్ మహబూబాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర ఈసీ మేంబర్ చారి, కృష్ణార్జునరావ్ లవరము, ఎల్లయ్య, రవీందర్రావు వివిధ శాఖల గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట నవంబర్ 5 (సూర్య మేజర్ న్యూస్): మండలంలో నిపాత మగ్దుంపురం గ్రామంలో మాదాసి కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకుస్థానిక కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను మంగళ వారం పరమార్శించి 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరస్వామి, మాజీ ఉప సర్పంచ్ ననుమాస కర్ణాకర్, పోలెపల్లి బిక్షపతి, బండారి సత్యం, శంకేసి రంజిత్, మాదాసి రమేష్, షేక్ బొత్త, మైదం మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన చేపట్టడం హర్షించదగ్గ విషయం

### ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్



తాడ్వాయి నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కులగణన చేపట్టడం అర్శించదగ్గ విషయమని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టనున్న బీసీ కులగణన, మండల ప్రజలు విజయవంతం చేయాలని ఎన్నో సంవత్సరాల నుండి బీసీ కులాల డిమాండ్ ను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి కి మండల బీసీ కులాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు.రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా కుల గణన బీసీ కులాలకు ఎంతో ఉపయోగ దీని ఆధారంగానే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందరికి అందుతాయని అధికారులు సమర్థవంతంగా కులగన చేపట్టాలని అయన పేర్కొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా సింగపురం నాగయ్య



స్టేషన్ ఘనపూర్, నవంబర్5,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు సింగపురం నాగయ్య ను రాష్ట్ర చైర్మన్ నాగరిగిరి ప్రీతం ఆదేశాల మేరకు జనగామ జిల్లా చైర్మన్ మహేందర్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంగళవారం నాగయ్య రాష్ట్ర,జిల్లా చైర్మన్ లని శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి క్షేత్ర స్థాయిలో కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర జనగామ జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లకు నాగయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇప్పిస్తాం

### పిఆర్‌టియు టీఎస్ మాజీ అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి

దుగ్గొండి నవంబర్ 5 (మేజరన్యూస్):.ఏకీకృత రూల్స్ సాధించి ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇప్పిస్తామని. పి ఆర్ టి యురాష్ట్ర సంఘ మాజీ అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి అన్నారు.వరంగల్,నల్గొండ,ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా మంగళ వారం మండలంలోని తిమ్మంపేట, మహమ్మదాపూర్, మల్లంపల్లి, దుగ్గొండి, లక్ష్మీపురం, నా చి నపల్లి,తొగర్రాయి ఉన్నత పాఠశాలలో పి అర్. అర్ టీ యు అధికారిక ఎమ్మెల్సీ అభ్యర్థి రాష్ట్ర సంఘ అధ్యక్షులు. పింగిలి శ్రీపాల్ రెడ్డి.కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక





మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వెంకటరెడ్డి రాష్ట్ర సంఘం మాజీ అధ్యక్షులు మాట్లాడుతూ.. ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి ఉపాధ్యాయులకు నెలనెలా పదోన్నతులు..ఇ ప్పిస్తామని అలాగే మెరుగైన ఫిట్మెంట్తో పిఆర్సి ఇప్పించడమే కాకుండా డిఏలు పెండింగ్ బిల్లులు అన్ని త్వరలో ఇప్పిస్తామని, ఉపాధ్యాయులకు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్య చికిత్సలు అందే విధంగా ఆరోగ్య కార్డులు ఇప్పిస్తామని,అందరికీ పాత పెన్షన్ వర్తించేలా కృషి చేస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు అజీజ్, ప్రధాన కార్యదర్శి పోలోజు బిక్షపతి,మాజీ అధ్యక్షులు పరుపాటి సుధాకర్ రెడ్డి,రాష్ట్ర బాధ్యులు రఘు, సుశీల, మహేంద్రనాథ్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గంలోకి పెండెం శివానంద్



నర్సంపేట నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గంలో నర్సంపేట పట్టణానికి చెందిన పెండెం శివానంద్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామకమయ్యారు. హైదరాబాదులోని ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా పెండెం శివానంద్ మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధి లక్ష్యంగా టిఆర్పిఎస్ పనిచేస్తుందని, చేనేత కార్మికుల సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. తనపై నమ్మకముతో రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించిన రాష్ట్ర కమిటీకి కు ధన్యవాదాలు తెలిపారు. తన అభివృద్ధికి సహకరించిన పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు బాల్నే సర్వేశం, పట్టణ అధ్యక్షులు రుద్ర ఓం ప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు



చిట్యాల, నవంబర్ 5 మేజర్ న్యూస్: నాగుల పంచమి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలోని దేవాలయాల వద్ద మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మంగళ వారం మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయం పక్కన ఉన్న పుట్ట వద్ద మహిళలు పిల్లలతో కలిసి పాలు, పసుపు, కుంకుమ చల్లి పూజలు నిర్వహించారు. నాగ దేవత చల్లని చూపుతో ప్రజలందరూ పాడి పంటలు సమృద్ధిగా పండి పిల్లా పాపలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేసినట్లు ప్రధాన అర్చకులు కృష్ణ మాచార్యులు చెప్పారు.

## మరుగుదొడ్లను సక్రమంగా వినియోగించుకోవాలి

### ఎంపీడీవో లెక్కల అరుంధతి



దుగ్గొండి నవంబర్ 5( మేజర్ న్యూస్) గ్రామాల్లో ప్రజలు మరుగుదొడ్లను సక్రమంగా వినియోగించుకోవాలని? ఎంపీడీవో లెక్కల అరుంధతి అన్నారు. మంగళవారం స్వచ్ఛ భారత్ మిషన్ కింద కట్టుకున్న మరుగుదొడ్ల వినియోగంపై సెంట్రల్ టీం పొనకల్, చలపర్తి గ్రామాలలో సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మోడం శ్రీధర్ గౌడ్ ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఏపీఓ శ్రీనివాస్ ఈసీ రాజు పంచాయతీ కార్యదర్శులు కవిత కావ్య పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

### గ్రామీణ వైద్యుల నూతన మండల అధ్యక్షులు గా రాజ్ కుమార్



తాడ్వాయి నవంబర్ 5మేజర్ న్యూస్ సూర్య: గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాజకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షులు గా చెప్పాల రాజ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రములో గ్రామీణ వైద్యుల సమావేశం జరిగింది. ఆర్ ఎం పి సమస్యల పై చర్చించారు. అనంతరం మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు.గౌరవ అధ్యక్షులు కొండా బతుల లక్సన్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించగా మండల అధ్యక్షులు గా చెప్పాల రాజకుమార్ ఏకగ్రివంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా యార్రం గారి వెంకట్,భయ్య రమేష్,ప్రధాన కార్యదర్శి భసాని సురేష్ సహాయ కార్యదర్శి దేసోజ్ వెంకట చారి సహాయ కార్యదర్శి దుబాసి సుధాకర్, కోశాధికారి గోరంటల అశోక్,గౌరవ అధ్యక్షులు కొత్తూరు సాంబయ్య,సలహాదారులు ము ద్దబోయిన సంతోష్, ముల్కాలా మహేష్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ మండల లోని గ్రామీణ వైద్యుల సమస్యల ను పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తనాని అన్నారు.నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రంథాలయాలను పరిరక్షించుకోవాలి



### గ్రంథాలయ సంస్థ ఉద్యోగులతో చైర్మన్ రవిచందర్ ప్రత్యేక సమావేశం

ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 5 (మేజర్ న్యూస్) : గ్రంథాలయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ అన్నారు. మంగళవారం ములుగు జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మండలాల వారీగా వారితో గ్రంథాలయానికి కావలసిన సదుపాయాలు, పుస్తకాలు కావలసిన అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి గ్రంథాలయంలో ప్రతి రోజూ ఎంతమంది వస్తున్నారు, రెగ్యులర్ గా వచ్చేవాళ్ళు ఎంతమంది వారికి కావలసిన పుస్తకాల వివరాలు ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయ నిర్వాహకులు వారికి ఉన్న సమస్యలు, వారి జీతాల పెంపు విషయంపై వివరించడం జరిగింది. గ్రంథాలయాల్లో చదువుకోవడానికి వస్తున్న విద్యార్థులకూ, నిరుద్యోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి కావలసిన సదుపాయాలు ఎర్పాటు చేసి వారికి సహకరించాలని అధికారులను ఆదేశించారు. వారికి కావాల్సిన అవసరాలు గాని పుస్తకాలు గాని మిగతా విషయాలను రాష్ట్ర మంత్రి సీతక్కకి,



స్టేట్ చైర్మన్ రియాజ్ దృష్టికి తీసుకెళ్ళి వారి అవసరాలు సమస్యలు తొందరగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధికారులు, ఉద్యోగులు, మండల ఉద్యోగులు పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా ఘనంగా నాగుల చవితి వేడుకలు

### పరశురాంపల్లి నాగదేవుని ఆలయం వద్ద భక్తుల కోలాహలం



గణపురం (రూరల్) నవంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: నాగుల చవితి పండుగ వేడుకలు మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. చెల్పూర్ కేటీపీపీలో చెల్పూర్ శివాలయంలో పరుషురాంపల్లి నగరంపల్లి దేవాలయాల వద్ద మహిళలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక మాసం మంగళవారం నాగుల చవితి రావడంతో ఆలయాలు భక్తులతో కిటికీలాడాయి. ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## కుటుంబ సర్వేపై లక్కమారి కాపు కులస్థులకు అవగాహన సదస్సు



గీసుగొండ నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ప్రభుత్వం నేటి నుండి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై గీసుకొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో వరంగల్, మహబూబాబాద్,భూపాలపల్లి జిల్లాల పరిధిలోని లక్కమారికాపు కమిటీలకు వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు ఏడకుల మల్లారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన లక్కమారికాపు రాష్ట్ర అధ్యక్షులు గోనే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న సందర్భంగా ప్రతీ ఒక్క కుటుంబం నుండి యజమాని తప్పనిసరిగా ఉండి ప్రతీ ఒక్కరి సర్వే ఫారాలను దగ్గరుండి నింపించాలని కులస్థులకు సూచించారు.వీటి ఆధారంగానే రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందించే పథకాలు ఇచ్చే అవకాశం ఉంటుంది.. కావున ఉన్నది ఉన్నట్లుగా నింపాలన్నారు. రాష్ట్రంలోనే కుటుంబ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించింది ఒక్క లక్కమారి కాపు సంఘం మాత్రమే అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీలో గూడ సుదర్శన్ రెడ్డి,ఊరడి మల్లారెడ్డి,గోనె రవీందర్,ఊరటి రవి,అనుముల లింగారెడ్డి, కొట్టం మహేందర్ రెడ్డి,కూస రవీందర్,గోనె మల్లారెడ్డి,రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి,మామిండ్ల మోహన్ రెడ్డి, ఊరటి మహిపాల్ రెడ్డి,అనుముల కుమారస్వామి,సింగిరెడ్డి కుమారస్వామి, గోనె శ్రీనివాస్ వివిధ గ్రామాల గ్రామాల అధ్యక్ష,కార్యదర్శుల, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదుపై ఎమ్మార్వోకు వినతి

కాటారం, నవంబర్ 05, మేజర్ సూర్య న్యూస్: గ్రాడ్యుయేషన్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు నమోదు కోసం ఫారం 18, ఫారం 19 దరఖాస్తు చేసుకునే వారికి గెజిటెడ్ అటాచ్డ్ సంతకం లేకుండా ఓటు నమోదు అవకాశం కల్పించాలని కాటారం తాసిల్దార్ నాగరాజుకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకునే వారికి ఫారం 18 ,ఫారం 19 నింపి దరఖాస్తులు సంబంధిత బి ఓ ఓ లు వ్యక్తిగతంగా పరిశీలించి చేయించి ఓటు నమోదు చేయాలని కోరారు. చాలామంది పట్టభద్రులు ఓటు నమోదులో గెజిటెడ్ అట్టాచ్డ్ సంతకం అడగడంతో దూర భారంతో సమయభావం వలన ఓటు నమోదు చేయడంలో ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. ఎలక్షన్ ఆఫీసర్ ఇచ్చిన జీవో ప్రకారం హెచ్ 4/1973/2024 జతచేసి ఓటు నమోదు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.. ఇచ్చిన దరఖాస్తును అటాచ్డ్ కాపీ లేకుండా బిఎల్వోలతో పరిశీలన చేసి ఓటు నమోదును అంగీకరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు బొల్లం సతీష్ గండు రాజబాబు, అనపర్తి తిరుపతి ,నడిపెల్లి సురేష్ రావు, హట్కర్ రమేష్ నాయక్, దేవు నాయక్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన ఉండాలి

### ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్



కాటారం, నవంబర్ 05, మేజర్ సూర్య న్యూస్: ఎయిడ్స్ పై ప్రతి ఒకరికి తప్పనిసరిగా అవగాహన ఉండాలని మహాదేవపూర్ ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్ అన్నారు. ఆశా డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వైద్యాధికారి మంతెన మౌనిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐ సి టి సి కౌన్సిలర్ గాదె రమేష్, డాక్టర్ మౌనిక మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీని హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సుఖ రోగాలు, టీబి కలిగి ఉన్న వారికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు కార్యక్రమాల నిర్వహించినట్లు తెలిపారు. హెచ్ఐవి, ఎయిడ్స్ బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తెలుసుకొని మసులుకోవడమే అసలైన మందు అని అన్నారు. పాజిటివ్ వ్యక్తులను ఆదరించాలని సూచించారు. సక్రమంగా ఏ ఆర్ టి మందులు వాడుకునే విధంగా రోగులను పురమాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ తిరుపతిరెడ్డి, సి హెచ్ ఓ నిర్మల, సూపర్వైజర్లు పద్మావతి, సరళ, టీవీ సూపర్వైజర్ రమేష్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 6,7 తేదీల్లో ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 05 మేజర్ న్యూస్: సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు 6, 7 తేదీల్లో ఇండ్ల జాభితా (హౌస్ లిస్టింగ్) తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం నుండి హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డిఓలు, ఎంపిఓలు, సూపర్ వైజర్లతో ఐడిఓసి కార్యాలయం నుండి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6, 7 తేదీల్లో గ్రామ, మున్సిపాలిటీలో ఇంటింటి జాభితా ప్రారంభం చేయాలని తెలిపారు. రెండు రోజుల్లో ఇంటింటి జాభితా గణనలో ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని, సర్వే పూర్తి అయిన తదుపరి మార్కర్ పెన్ తో తేదీ వేయాలని సూచించారు. 8వ తేదీ నుండి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం కావాలని తెలిపారు. ఈ ప్రక్రియ 15 రోజుల్లో పూర్తి చేసేందుకు పభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.జిల్లాలో 12 మండలాలు, భూపాలపల్లి మున్సిపల్ పరిధి కలిపి 1,31,030 ఇండ్లు సర్వే నిర్వహణకు 993 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్వే నిర్వహణకు గ్రామీణ ప్రాంతాల్లో 842 మంది, పట్టణ ప్రాంతంలో 92 మందితో కలిపి మొత్తం 934 మంది ఎన్యూమరేటర్లును నియమించామని, రిజర్వ్ లో 109 మందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పర్యవేక్షణకు గ్రామీణ ప్రాంతాలకు 92 మంది, పట్టణ ప్రాంతానికి 9 మంది, రిజర్వ్డ్ లో 22 మంది మొత్తం 123 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విఓఎస్ లను నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేలో 6వ తేదీ నుంచి ఎన్యూమరేటర్లు క్షేత్ర స్థాయికి వెళ్లి ఇంటింటి జాభితా సర్వే చేయనున్నట్లు తెలిపారు. గణనకు 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ గా కేటాయించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబూరావు, డిపిఓ నారాయణ రావు, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సిఐ



చెన్నారావుపేట నవంబర్ 5 (సూర్య మేజర్ న్యూస్): ధాన్యం కొనుగోలు కేంద్రాలను నెక్కొండ సిఐ చంద్రమోహన్ పరిశీలించారు. మంగళవారం చెన్నారావుపేట, కోనాపురం, ఉప్పరపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో

# మౌలిక వసతులు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**- రైతులకు అధికారులు,రైస్ మిల్లర్లు సహకరించాలి**

**- మండలంలో విస్తృత పర్యటన**

మరిపెడ,నవంబర్ 05,మేజర్ న్యూస్(సూర్య):కొనుగోలు కేంద్రాలలో రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ, కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం మరిపెడ మండలం చిల్లంచెర్ల, రాంపూర్, దంతాలపల్లి, పెద్దముప్పారం,పెద్ద వంగర, లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు





కేంద్రాలను నిర్వహించాలని, కేంద్రాలలో మౌలిక వసతులు త్రాగునీరు ,మరుగుదొడ్లు, విద్యుత్,సౌకర్యాలు కల్పించాలని,సన్నరకం,దొడ్డు రకం,కేంద్రాలలో రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ కొనుగోలు చేపట్టాలని,రైతు యొక్క ఆధార్ కార్డు,బ్యాంకు పాస్ బుక్,తదితర అంశాలను ఆన్లైన్లో వెంటనే నమోదు చేయాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు మ్యచ్చుర్,వచ్చే విధంగా ఎలా చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించాలన్నారు,ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సెంటర్ నిర్వాహకులు నిర్వహించాలని ఆదేశించారు,ధాన్యం కొనుగోలాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు,రైస్ మిల్లర్లు సహకరించాలని,జిల్లా వ్యాప్తంగా (226) కేంద్రాలు కొనసాగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు,డిసిఓ వెంకటేశ్వర్లు,డిఎస్ఓ ప్రేమ్ కుమార్,సెంటర్ నిర్వాహకులు సంబంధిత తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు,

# తెలంగాణలో కొనసాగుతున్న కాంగ్రెస్ అరాచక పాలన



## బిల్లును చెల్లించకుండా సర్పంచుల పై అణచివేత ధోరణి సరికాదు

**- ఎమ్మెల్సీ శాసనమండలి**

**ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి**

శాయంపేట, నవంబర్ 5, ( సూర్య న్యూస్ ) : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో గ్రామాల అభివృద్ధిలో పాలుపంచుకున్న సర్పంచులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక బిల్లులు చెల్లించకుండా , వారిపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తుందని, తెలంగాణలో అరాచక పాలన కొనసాగుతుందని ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోకుండా పోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డ్, స్మశానవాటిక, పల్లె ప్రకృతి వనం, చెత్త తరలింపులకు ట్రాక్టర్లు, సీసీ రోడ్లు, ఇంటింటికి భగీరథ నీరు అందజేయడంతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడిందన్నారు. గ్రామ సర్పంచులు మధ్యతరగతి కుటుంబీకులని, కొంతమంది కూలి పని చేశారని, అభివృద్ధి పనుల కోసం తమ బంగారం కుదం పెట్టి, అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేసారని, ప్రభుత్వం సర్పంచ్ లకు లక్షల్లో బకాయిలు చెల్లించాల్సి ఉండగా మొండి చేయి చూపిస్తుందన్నారు.బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం భరోసా ఇవ్వకుండా భయపెడుతుందని విమర్శించారు. బకాయిలు చెల్లించాలని ముట్టడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా మధ్య రాత్రి అక్రమ అరెస్టులు చేసి ప్రభుత్వం రాష్ట్రం లో భయానక వాతావరణం సృష్టించిందని, సర్పంచులకు మద్దతుగా వెళ్లిన మమ్మల్ని కూడా అరెస్టులు చేసి అణచివేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ప్రకటించారని, ఇప్పటి వరకు ఆ హామీని నిలబెట్టుకోలేదని, ప్రభుత్వానికి అవగాహన, అనుభవలోపం, అతి విశ్వాసం, అహంకారంతో ముందుకు సాగుతుందని విమర్శించారు. ప్రభుత్వమే ప్రజలకు చుక్కలు చూపిస్తుందని, ఇదే పాలన కొనసాగితే మరో ఏడాదికి ప్రజలే ప్రభుత్వానికి చుక్కలు చూపిస్తారని అన్నారు. ప్రభుత్వం బాధ్యతయుతంగా పనిచేయాలని, తప్పులను సవరించుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసాలు మానుకొని ప్రజల్లో విశ్వసనీయతను కాపాడుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

మాజీ సర్పంచ్ కు పరామర్శ శాయంపేట మాజీ సర్పంచ్ వల్పదాసు చంద్రమౌళి ఇటీవల బైపాస్ సర్జరీ చేసుకొని ఇంటికి రాగా మంగళవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి సందర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మనో ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ వెంట పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, పరకాల ఏఎంసీ మాజీ డైరెక్టర్ నిమ్మల మహేందర్, నాయకులు దుంపల మహేందర్ రెడ్డి, అడుప ప్రభాకర్, పొడిశెట్టి గణేష్, తరుణ్ గోపి, విజయ్, కరుణాకర్, రాజమహమ్మద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



జఫర్ గడ్, నవంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రమైన జఫర్ గడ్ లో నాగుల చవితి వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు స్థానిక శివాలయంలో గల పుట్టకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసారు.మహిళలు పవిత్రమాసంగా కొలిచేకార్తీక మాసంలో వచ్చే శుక్ల పక్ష చవితిరోజున నాగుల పంచమీ వేడుకలను నిర్వహిస్తారు.సకల దోషాలు తొలగిపోవాలని,ముఖ్యంగా సర్పదోషాలు తొలగిపోవాలని,సంతాన సౌభాగ్యంను పొందాలని,పాడి పంటలు సుభిక్షితంగా ఉండాలని నాగదేవతను ప్రార్థించి పుట్టలో పాలు పోసే కార్యక్రమాలు చేసారు. ఈ కార్యక్రమంలో మహిళలు.. పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

### పి.ఆర్.టి.యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్



గీసుగొండ నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య)ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గీసుగొండ మండలం లోని పలు పాఠశాల, కళాశాలలో పి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పి.ఆర్.టి.యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ మాట్లాడుతూ పి.ఆర్.టి.యు తోనే ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తామని,కేజీబీవి టీచర్స్ కు మినిమం టైం స్కేల్ ,మోడల్ స్కూల్ టీచర్స్ కు 010పద్దు కింద జీతాలు ఇప్పిస్తామని, పెండింగ్ బిల్లులు క్లియర్ అయ్యే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు.పి.ఆర్.టి.యు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గఫార్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకట్ రావు,సీనియర్ సభ్యులు మనోహర్ , మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల కార్యదర్శి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి



నర్సింహులపేట,నవంబర్05 సూర్య మేజర్ న్యూస్.నాగుల చవితి పండుగను భక్తులు భక్తిశ్రద్ధలతో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాల్లో పుట్ట దగ్గరికి వెళ్లి నాగేంద్రుడికి పూజలు చేసి పాలు పోసి తమ కుటుంబాలను నాగేంద్రుడు కాపాడాలని పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాలు,గుడ్లు,చలిమిడి నువ్వులు తోపాటు ప్రసాదాలు నివేదించి పసుపు కుంకుమలతో పూజలు చేసి పుట్టపై కండువాలు కప్పి,పుట్ట మట్టిని తిలకంగా ధరించి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ.. సర్ప దోష నివారణకు ఈరోజు పూజలు చేయడం వలన దోష నివృత్తి అవుతుందని అన్నారు.

# వరి కోత మిషన్లకు ధరల నిర్ణయం

### వరి కోత మిషన్లకు ధరలు నిర్ణయించిన తహసిల్దార్

వెంకటాపురం నూగూరు నవంబర్ 5 సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురంమండల పరిధిలోని గ్రామంలో వరి కోతకు సంబంధించి మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లక్ష్మి రాజయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భం గా వరి కోత యంత్రాల యజమానులు ఇష్టానుసారం ధరలు పెంచుతు






న్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వరి కోత మిషన్ల యజమాను కృష్ణారావు బిక్షపతి లను కలసి వరి కోత కు సంబంధించిన ధరను నిర్ణయించారు. వరి ధాన్యం కటింగ్ కు హార్వెస్టింగ్ మిషన్ ధరలు ఒక గంట కిరాయి చైన్ మిషన్ ధర రూ3000/- గా, ఫోర్ వీలర్ మిషన్ ధర రూ. 2200/- గా రైతులు చెల్లించేందుకు ఆమోదించారు.ఇంతకంటే ఎక్కువ డబ్బులు తీసుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది తహసిల్దార్ సిబ్బంది

## ఉపాధ్యాయలకు బకాయిపడ్డ

# నాలుగు డిఏలు వెంటనే విడుదల చేయాలి

ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 5 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులకు బకాయిపడ్డ నాలుగు డీఏ లను వెంటనే విడుదల చేయాలని జిల్లాఆదనపు రెవెన్యూ కలెక్టర్ మహేందర్ జీ కి వినతిపత్రం సమర్పించారు. మంగళవారం టిపియూఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సల్లగొండ పద్మాకర్ రెడ్డి, ఆకుల శేఖర్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు డిఏలు ఉవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఈ – కుబేరు లో పెండింగ్ బిళ్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పిఆర్సి కమిటీ రిపోర్ట్ ద్వారా ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలల కాలం గడిచినప్పటికీ ఆర్థిక పరమైన ఎలాంటి ప్రయోజనం ఉద్యోగ ఉపాధ్యాయు లకు కలగలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయు లకు బకాయిపడ్డ నాలుగు డిఎల్ తో పాటు, ఈ – కుబేర్ పెండింగ్లో ఉన్న బిళ్ళలను విడుదల చేయాలని లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమ కార్యచరణ రూపొందుతామని అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండల, జిల్లా కేంద్రాలలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఆందోళన



చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చినట్లైతే ఈనెల 23వ తేదీన హైదరాబాద్ నందు ఇంద్రపార్కు వద్ద ధర్మగ్రహ దీక్ష చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయులు వాంకుడొతు జ్యోతి, గోనె రవిందర్, ఎడ్ల సంపత్, కోండపాక సదానందం, నూనె శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఉప కులాల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు

### మాదిగ ఉప కులాల జేఏసీ

వర్ధన్నపేట నవంబర్ 05(మేజర్ న్యూస్ సూర్య); మాదిగ , మాదిగ ఉప కులాల జేఏసీ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు అతీతంగా, ప్రజా సంఘా లకు అతీతంగా , ఉద్యోగులను మేధావుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయ ప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ మాదిగ జేఏసీ నాయకులు మిద్దెపాక రవీందర్ ధన్యవాదములు తెలియజేశారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో జేఏసీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిలుగా జేఏసి నాయ కులు పాల్గొన్నారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ్ఛఖీఛీ వర్గీకరణను వెంటనే అమ లుచేయాలని ,అది అమలయ్యే వరకు ఎ లాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడదు అని ప్రభుతాన్ని డిమాండ్ చేసుకొనుటకై వర్ధన్న పేట , పర్వతగిరి , ఐనవోలు , హసంపర్తి , కాజీపేట , హన్మకొండ , వరంగల్ మండ లాల నుండి వందలాదిగా మాదిగ , ఉప కులాల జాతి బిడ్డలను తరలించిన , నాయ కులకు , కార్యకర్తలకు , తరలి వచ్చిన జాతి బిడ్డలకు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ఐక్యతను నిర్ణతరం కొనసాగించాలని అందులో అందరూ కంకనబద్ధులై కలిసి ఉండాలని విజ్ఞప్తి చేశారు.తూల్ల కుమారస్వామి , జన్ను రాములు ,జన్ను నరుసన్న , వళ్ళందాస్ కుమార్ , మారపెల్లి ఎల్లయ్య , డాక్టర్ కొండేటి శ్రీనివాస్ ,కంజర్ల మహేష్ , జక్కీ శ్రీకాంత్ , తాటికాయల వివేకానంద , దమ్మన్నపేట యకన్న , జన్ను రాజు , జోగులా సంపత్ లు తదితరులు పాల్గొన్నారు



# జాబ్ చార్ట్ ప్రకారమే విధులు నిర్వర్తించాలి



## బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు

నర్సంపేట నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య):జాబ్ చార్ట్ ప్రకారమే ఆశా వర్కర్లకు విధులు కేటాయించాలని, పారితోషికం లేని పనులు చెప్పవద్దని బీ ఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు కోరారు. మంగళవారం మండలంలో నిభాంజిపేట ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ కి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా గోనె యువరాజు, ఆశల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలవాల లలిత లు మాట్లాడుతూ హెల్త్ ఆఫ్ డైరెక్టర్ అండ్ కమిషనర్ కార్యాలయం నుండి సెప్టెంబరు లో ఆశాలు చేయాల్సిన పనులను జాబ్ చార్ట్ ద్వారా సర్కులర్ జారీ చేశారని, అట్టి మెమోను అందరు మెడికల్ ఆఫీసర్లు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఇప్పటికీ కొన్ని సబ్ సెంటర్లలో ఆశలకు సబ్ సెంటర్ డ్యూటీ చేయాలని ఏఎన్ఎంలు ఒత్తిడి తీసుకొస్తున్నారని అన్నారు. ఏ ఎం సి టార్గెట్ పేరుతో ఆశలను వేధించడం సరికాదన్నారు.

ఈ నెల 11న జిల్లాలో ఉన్న ఆశా వర్కర్ల సమస్యలు గుర్తించి జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాలు షామ ,రమ, మంజుల, శ్రీలత, సరిత, అనిత సునీత, రజిత౽ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ము తింటున్నాం ప్రతి ఒక్కరం సేవ చేద్దాం

## హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ అప్పయ్య

ధర్మసాగర్ నవంబర్ 5 (మేజర్ న్యూస్); ఉద్యోగస్తులుగామనమంత ప్రజల సొమ్ము జీతాలుగా తీసుకుంటామని అందుకోసమే ప్రతి ఒక్కరం ప్రజలకు సేవ చేసే విధంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ అప్పయ్య కోరారు. హనుమ కొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జి. గోపీనాథ్ అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాలలో ఆపరేషన్లు , డెలివరీలు టార్గెట్ కంటే అధికంగా చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారి ధర్మసాగర్ మండలాన్ని సందర్శించడంతో వైద్యులు వైద్య సిబ్బంది జిల్లా వైద్యాధికారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల అంటే ఎర్రమందు తెల్ల బిళ్ళలు అనే సంస్కృతి నుండి అత్యాధునిక పరికరాలతో చికిత్స అందించే స్థాయికి వచ్చామని ఆయన గుర్తుచేశారు. నేటికీ మధ్యతరగతి ,పేదవారు మాత్రమే ప్రభుత్వ వైద్యశాలను ఉపయోగించుకుంటున్నారని వారికి మెరుగైన సౌకర్యం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించిన ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. మండలంలోని వివిధ సబ్ సెంటర్ల పనితీరును ఆయన వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సబ్ సెంటర్లో కావలసిన ఇంక్యుప్ మెంట్లతో పాటు మెడిసిన్ ను అందుబాటులో ఉంచి రోగులకు అందించాలని ఆయన కోరారు. ప్రభుత్వ వైద్యశాల అంటే ఒకప్పుడు ఎవరూ వచ్చేవారు కాదని నేడు ప్రతి ఒక్కరు కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రభుత్వ వైద్యం ఉందని అనుకునే విధంగా సేవలు అందించాలని ఆయన కోరారు. ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి గోపీనాథ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారిని శాలువాతో సన్మానించి పూల మొక్కలు, పూల బొకె లను అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముప్పారం వైద్యాధికారి డాక్టర్ కవిత, నారాయణగిరి వైద్యాధికారి డాక్టర్ భారతి, తాటికాయల వైద్యాధికారి డాక్టర్ రుచిత ,ఏలకుర్తి వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య, పెద్ద పెండ్యాల వైద్యాధికారి డాక్టర్ మహేందర్, డాక్టర్ కవిత, డాక్టర్ శ్వేత తో పాటు టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి ఏ ఈ రాధాకృష్ణ, రాధిక డిఇఎం ఓ అశోక్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నెహ్రూ చంద్ర నాయక్, సూపర్వైజర్లు రామ్మోహన్ రావు, సులోచన, ప్రసన్న కుమారి సీనియర్ అసిస్టెంట్ రాధిక, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.







## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు కట్రాల విద్యార్థిని ఎస్ శృతి ఎంపిక



వర్ధన్నపేట నవంబర్ 5(మేజర్ న్యూస్ సూర్య); నవంబర్ 4వ తారీఖున జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్ 17 యోగ బాలికల విభాగంలో కట్రాల పాఠశాలలో చదువుతున్న ఎస్ శృతి రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక అయినట్లు తెలియజేశారు ఈనెల 7వ తారీఖున జరిగే రాష్ట్ర స్థాయి పోటీలు వరంగల్ జిల్లా లోని కెమిస్ట్రీ భవన్ పోచం మైదాన్ లో జరిగే పోటీలలో పాల్గొంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీధర్ మరియు ఫిజికల్ డైరెక్టర్ ఎస్ జీఎఫ్ వర్ధన్నపేట జోన్ సెక్రటరీ గుగులోతు సోమన్న ఒక ప్రకటనలో తెలిపారు వీరికి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గ్రామ ప్రజలు అభినందించారు

## ఆటో బైక్ డి మహిళా మృతి



జఫర్ గడ్, నవంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: జఫర్గడ్ మండల కేంద్రంలో ఆటో బైక్ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సోమవారం మండల కేంద్రం నుండి స్టేషన్ ఘన్పూర్ కు బ్యాంకు పని నిమిత్తం తన కుమారునితో కలిసి బండ్ల యేసులత తన కుమారుడు ప్రవీణ్ తో కలిసి స్టేషన్ఘన్పూర్ బయలుదేరి వెళుతుండగా స్టేషన్ఘన్పూర్ వైపు వెళ్తున్న ఆటో బైక్ ను ఓవర్టే క్ చేసే క్రమంలో బైకును వెనక నుండి ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయిన తల్లి కొడుకులను ఆస్పత్రికి తరలించే గ్రామంలో యేసులత తలకు బలమైన గాయాలతో మృతిచెందగా తీవ్ర గాయాలైన కొడుకు ప్రవీణ్ ను ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేస్తున్నట్లు ఎస్సై రామ్ చరణ్ తెలిపారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్ చరణ్ తెలిపారు.

## క్రీడాకారుడికి ఆర్థికసాయం అందజేత



నర్సంపేట నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర స్థాయి అండర్– 17 కబడ్డీ పోటీలకు సెలెక్ట్ అయినా కబడ్డీ క్రీడాకారుడు జన్ను విష్ణువర్ధన్ ను వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్ ఆర్ యూనివర్సిటీ డాక్టర్ . పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అభినందించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కబడ్డీ కోచ్ యాట రవికుమార్ శిక్షణలో మిని స్టేడియం ప్రతిరోజు కొనసాగుతున్న కబడ్డీ శిక్షణ శిబిరాన్ని వినియోగించుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సెలెక్ట్ అవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోనబోయిన సారంగపాణి౽ చెన్నబోయిన రామదాసు,గూడెపు బిక్షపతి బానోత్ దేవిలాల్ ,నాడెం సంతోష్ ,వెటర్నరీ డాక్టర్లు శ్రీకాంత్ ,శ్రావణ్ ,రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

**నెలకు 12 వెయ్యిల రూపాయల జాడ లేదు**

**ఉచిత బస్సు స్కీం తో రోడ్డునపడ్డ బతుకులు**

**ఆదుకునే నాథుడు లేక ఔగోలిస్తున్న ఆటోవాలాలు**

**వరంగల్ తూర్పు మాజి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

వరంగల్ ప్రతినిధి నవంబర్5 మేజర్ న్యూస్(సూర్య): ఆటో కార్మికుల ను ఆదుకునే నాథుడు లేక పూట పూటకు ఇల్లు గడవక ఇంటిల్లిపాది ఔగోలిస్తున్నారని వరంగల్ తొలి మేయర్,వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆటో కార్మికుల కు నెల నెలకు ఇస్తామన్న 12 వెయ్యిల రూపాయల జాడలేదని





గుర్తు చేశారు.అంతేగాక ఇచ్చిన హామీ కంటే వారు ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు పథకం తో మరింత ఆటోవాలాలు రోడ్డునపడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం పై నన్నపునేని నరేందర్ మండిపడ్డారు.ఆటో కార్మికుల న్యాయం కోసం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కు ఆటో కార్మికుల తో కలిసి నరేందర్ మహదర్న కు వెళ్లారు.అనంతరం హైదారబాద్ లో జరుగుతున్న దర్నలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి ఆటో కార్మికుల కు నన్నపునేని నరేందర్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్టకొట్టిందని వారికి అండగా ఉంటామని అన్నారు.లక్షలాది ఆటో కార్మికులు ఏ దిక్కు లేక రోడ్డునపడ్డారని ఆటో కార్మికులకు ఇస్తామన్న నెలకు రూ.12 వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అలాగే చనిపోయిన ఆటో కార్మికులకు 20 లక్షల పరిహారం అందించాలి అని నరేందర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆటోలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి ప్రయాణించి వారికి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఏఐటియూసి,సిఐటియు,బిఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు, వరంగల్ తూర్పు ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు సంజీవ, శ్రీధర్ రెడ్డి,సంజీవ్ ,బాబు సదానందం, స్వామి, జయరాం, యాకుబ్, రమేష్, శివ,యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## టేస్టీ గోల్డ్ ఆయిల్ కంపెనీ వారి ఆధ్వర్యంలో వీక్లీ లక్కీ డ్రా




**విజేతలకు బహుమతుల ప్రధానం**

**మొదటి బహుమతి ఐదు గ్రాముల గోల్డ్**

**గెలుపొందిన సామల చక్రపాణి**

పరకాల రూరల్ నవంబర్5 మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలో టేస్టీ గోల్ ఆయిల్ కంపెనీ వారి ఆధ్వర్యంలో వీక్లీ లక్కీ డ్రా నిర్వహించారు.ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలకు పట్టణ కేంద్రంలోని సాయి ఆయిల్ ట్రేడర్స్ వారి షాపు వద్ద టేస్టీ గోల్ కంపెనీవారు విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఐదు గ్రాముల గోల్ మొదటి బహుమతి గెలుపొందిన సామల చక్రపాణి కి అందజేయడం జరిగింది.రాకేష్.మధుకర్ .శివకృష ్ణ.లావణ్య. దివ్య.లకు ఒక్కొక్కరికి 30 గ్రాముల సిల్వర్ కాయిన్ లు గెలుపొందడం జరిగింది. వారికి కంపెనీ వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టేస్టీ గోల్ కంపెనీ వారు స్వామి .అరవింద్. సాయి ఆయిల్ ట్రేడర్స్ ఎర్రం రవీందర్ జూలూరి బిక్షపతి మరియు తదితరులు పాల్గొన్నారు.






## నేటి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ ప్రతినిధి నవంబర్5 మేజర్ న్యూస్(సూర్య):నేటి (బుధవారం) నుండి జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లా ప్రజలందరూ పాల్గొని సరియైన సమాచారం అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా ప్రజలను కోరారు.జిల్లాలోని మొత్తం సుమారు 2 లక్షల 63 వేల కుటుంబాలు( జిడబ్ల్యూఎంసీ, వర్ధన్నపేట,నర్సంపేట మునిసిపల్ అర్బన్ పరిధిలో 1,17,256 కుటుంబాలు,రూరల్ పరిధి 11 మండలాల్లోని1,45,882 కుటుంబాలు )లకు గాను (150) కుటుంబాలను ఒక గణన బ్లాకు చొప్పున మొత్తం 1841 గణన బ్లాకులుగా విభజించి,2025 గణకులను మరియు సుమారు (10) గణకులకు ఒక పర్యవేక్షకుడు చొప్పున మొత్తం 204 పర్యవేక్షకులను నియమించి వారికి గత మూడు రోజులుగా శిక్షణా తరగతులు నిర్వహించి సన్నద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఇట్టి సర్వే మొత్తం (2) దశలలో నిర్వహించడం జరుగుతుందని, మొదటి దశ ఈ నెల 6 నుండి 8వ తేదీ వరకు ఇంటింటి సర్వే చేసి కుటుంబ జాబితా షెడ్యులు ద్వారా మొత్తం కుటుంబాల జాబితాను రూపొందించడం జరుగుతుందన్నారు.రెండవ దశ ఈ నెల 9 నుండి (15) రోజుల పాటు సర్వేచేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు.ఇట్టి సర్వే గురించి విస్తృత ప్రచారం చేయడం జరిగిందని, ప్రజాప్రతినిధులు కూడా ఈ సర్వే నందు భాగస్వాములు ఆవుతారన్నారు. ఈ సర్వేలో జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యులై ఖచ్చితమైన సమాచారం అందించాల్సిందిగా కలెక్టర్ ఒక ప్రకటన లో కోరారు.

# పరిపాలన గాలికి వదిలి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్న రేవంత్ రెడ్డి

### రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### కడియం శ్రీహరి చేసిన అభివృద్ధి ఏమి లేదు

### రైతుల ఖాతాలో ఒక్కపైస పడలేదు

### బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



స్టేషన్ ఘనపూర్, నవంబర్5,మేజర్ న్యూస్(సూర్య):సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన గాలికి వదిలి పదవి కాపాడుకోడానికి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నాడని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డా.తాటికొండ రాజయ్య విమర్శించారు.మంగళవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం, ఇప్పగూడెం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే రాజయ్య సందర్శించారు. రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ10 రోజుల క్రితం ఈ ఐకేపీ సెంటర్ ను స్థానిక ఎంఎల్ఏ కడియం శ్రీహరి వచ్చి ప్రారంభించి వెళ్ళాడని ఆ సమయంలో రైతులకు కల్లబొల్లి మాటలు చెప్పి తనది బాధ్యత,ఎవరికీ డబ్బులు రాకపోయినా తన వద్దకు రండి అని, మాయ మాటలు చెప్పి వెళ్లిపోయాడని ఎద్దేవా చేశారు. కానీ ఇక్కడ పరిస్థితి చూస్తే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఐకెపి సెంటర్ నుండి ఒక్క పైసా కూడా రైతుల ఖాతాలో ఇప్పటివరకు పడలేదని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను నిండా మోసం చేశాడని ఆరోపించారు. 6 గ్యారంటీలు అని చెప్పి అందులో రైతు రుణమాఫీ కూడా ఉందని అబద్ధాలు చెప్పితే రైతులు నమ్మి ఓట్లేసిన తర్వాత గద్దెనెక్కి వాళ్ళని నిండా ముంచాడని విమర్శించారు. ఇప్పటివరకు కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రైతు రుణమాఫీ జరిగింది.కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం ఊసే లేదు, ఉన్నది పోయింది ఉంచుకున్నది పోయినట్టుగా, రేవంత్ ప్రభుత్వ పనితీరు ఉందని మండిపడ్డారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని మాట్లాడుతున్నాడు 1994 నుంచి ఇప్పటివరకు ప్రజాప్రతినిధిగా ఉన్నాడు ఇద్దరం రచ్చబండలో కూర్చుందామన్నారు. ఇప్పగూడెం గ్రామానికి అతను ఎంత అభివృద్ధి చేశాడో, తానెంత అభివృద్ధి చేశానో తేల్చుకుందాం రమ్మని సవాల్ విసిరారు. గత పది సంవత్సరాలుగా ఇప్పగూడెం గ్రామాన్ని ఎన్నో రకాలుగా అభివృద్ధి చేసుకున్నామని ఈరోజు కడియం తన రాజకీయ స్వార్థం కోసం పార్టీ మారి తన మేలు తన బిడ్డ మేలు చూసుకుంటున్నాడు తప్ప నియోజకవర్గ ప్రజల మేలు గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.అతనికి ఎలా మంత్రి కావాలి అనే ఆలోచన తప్ప నియోజకవర్గ రైతులు కష్టాలు ఎలా తీర్చాలి అనే కనీస ఆలోచన కూడా లేదని రాజయ్య వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మెన్ మారపాక రవి, మాజీ కుడా డైరెక్టర్ ఆకుల కుమార్,మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఆకుల నర్సింహులు,బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు బొంకూరి మహేష్, రైతులు జిట్టబోయిన వెంకటయ్య,కత్తులు బుచ్చయ్య,ఆరుట్ల మల్లారెడ్డి, కత్తులు సోమల్లు,గొడిశాల వీరస్వామీ,ఎన్ రెడ్డి నారాయణరెడ్డి, అన్నెపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



---

## మరుగుదొడ్లను సక్రమంగా వినియోగించుకోవాలి

### ఎంపీడీవో లెక్కల అరుంధతి



దుగ్గొండి నవంబర్ 5( మేజర్ న్యూస్) గ్రామాల్లో ప్రజలు మరుగుదొడ్లను సక్రమంగా వినియోగించుకోవాలని? ఎంపీడీవో లెక్కల అరుంధతి అన్నారు. మంగళవారం స్వచ్ఛ భారత్ మిషన్ కింద కట్టుకున్న మరుగుదొడ్ల వినియోగంపై సెంట్రల్ టీం పొనకల్, చలపర్తి గ్రామాలలో సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మోడం శ్రీధర్ గౌడ్ ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఏపీఓ శ్రీనివాస్ ఈసీ రాజు పంచాయతీ కార్యదర్శులు కవిత కావ్య పాల్గొన్నారు.

## ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే

# విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ నడికూడ మండలం అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్

పరకాల రూరల్ సెప్టెంబర్5 మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ఇంటికి వచ్చిన అధికారులకు నడికూడ మండల ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని నడికూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ కోరారు. మంగళవారం నడికూడ మండల కేంద్రంలో మంగళవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నడికూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ల నవీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా. ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 వ తేదీ నుండి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి కుటుంబం యొక్క పూర్తి వివరాలను సర్వే చేయడానికి అధికారులు వస్తున్నారని వారందరికీ మండల ప్రజలు సహకరించి మీ కుటుంబ సభ్యుల వివరాలను అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం కుమారస్వామి గ్రామ ప్రధానకార్యదర్శి జీల శ్రీనివాస్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి యుగేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రావుల సురేష్, దుప్పటి సదానందం, జీల కుమార్, నీలాటి రజిత, అప్పం రేణుక,బూత్ సభ్యులు దుప్పటి అనిల్, అల్లూరు బాబు, నీరాటి రాములు, అట్టెం బాబు,బుర్ర నరేష్, జంగిలి శ్రీకాంత్, జంగిల్ పరుశురాం దుప్పటి మల్లేష్, అల్లూరి బాబు, కాకి బద్రి పాల్గొనడం జరిగింది.



## పాఠశాల అభివృద్ధికి చేయూత



డోర్నకల్ నవంబర్ 05: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలంలోని పెరుమాళ్ళ సంకీస జిల్లా పరిషత్ పాఠశాలకు శ్రీసాయి మినరల్ యజమాని 25వేల రూపాయలు పాఠశాల అభివృద్ధి కోసం విరాళం అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి మాట్లాడుతూ పేద బడుగుబలహీన వర్గాల పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలకు మానవతా దృక్పథంతో కాశీనాథ్ సుధారాణి దంపతులు పాఠశాల అభివృద్ధి కోసం విరాళం ఇవ్వడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరు వీరిని ఆదర్శం తీసుకొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రమ్మిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు కరుణశ్రీ వెంకట్రామయ్య,నాగమణి , స్నేహలత,భవాని భూమా.వెంకటే శ్వర్లు , సారలమ్మ పూల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

### ఘనంగా నాగుల చవితి వేడుకలు

### -చకిలేల అలివేణి నాగరాజు దంపతులు భక్తులకు



### అన్నప్రసాద వితరణ

తొర్రూరు నవంబర్ 05 మేజర్ న్యూస్:(సూర్య )నాగుల చవితి సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో వెంకటాపురం రోడ్డులో గల నాగేంద్ర స్వామి పుట్ట వద్ద భక్తులు మంగళవారం ఉదయం తెల్లవారుజాము నుండి మొక్కులు చెల్లించుకున్నారు. పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. పుట్ట వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తులకు 9వ వార్డు మున్సిపాలిటీ కౌన్సిలర్ చకిలెల అలివేణి నాగరాజు సాకారం తో చకిలేల మణిరాజ్ మరియు ఫణిరాజ్ దంపతులు భక్తులకు అన్న ప్రసాదం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో సామూహికంగా నాగేంద్ర స్వామికి పూజలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని, సుమారు 500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### శ్రీ వివేకవర్ధినిలో దాశరథి వర్ధంతి వేడుకలు



కేసముద్రం నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళవారం దాశరథి కృష్ణమాచార్యుల వర్ధంతి వేడుకలను నిర్వహించా రు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ దాశరథి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ గొంతును తన సాహిత్యం ద్వారా వినిపించిన మహాకవి దాశరథి అన్నారు. నిజాం ప్రభువును ఎదిరిస్తూ, తెలంగాణ విముక్తి కోసం అనేక రచనలు చేశాడన్నారు. దాశరథి కృష్ణమాచార్య మన మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో జన్మించాడన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు







మహబూబాబాద్ టౌన్,నవంబర్ 05, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ మహా గాయత్రీ దేవాలయంలో శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో వెంకటేశ్వర బజార్ నాగేంద్ర స్వామి దేవాలయం క్యాబిన్ రోడ్ లోని శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాలస్వామి దేవాలయంలోని శికార్ కన్న గడ్డ లో స్వర్గీయ తుప్పకూరి శివయ్య ఇంట్లో వెలిసిన పుట్ట వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు సుబ్రహ్మణ్యస్వామి స్వామికి పంచామృతం అభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించినారు పుట్టలో భక్తులు పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు ఉదయము నుండే మహిళలు అనేక దేవాలయాల్లో బారులు తీరి భక్తిశ్రద్ధలతో మాకు సకల సౌభాగ్యాలు ఆరోగ్యాలు ఐశ్వర్యాలు ఎలాంటి అనారోగ్యాలకు బారిన పడకుండా ఉండాలని మొక్కుతూ దీవించాలని మనసారా ప్రార్థించారు అలాగే కార్తీక మాసం మొదటి మంగళవారం కావడంతో దేవాలయాలు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు ఎలాంటి ఇబ్బందులు కాకుండా దేవాలయ కమిటీ సభ్యులు ముందుగా పలు ఏర్పాట్లు చేసినారని తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికుల ఒక్కరోజు సమ్మెకు సహకరించండి

### మన సమస్యలు పరిష్కారం కావాలంటే కలిసి పోరాడాలి

### సర్పంచ్ ఎన్నికల తర్వాత మన జీవోలు అమలుకానివ్వరు

### మన బతుకులు మారాలంటే

### ప్రభుత్వంతో కొట్లాట తప్పదు

### మండల అధ్యక్షు కార్యదర్శులు లతీఫ్, అశోక్



బయ్యారం నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర కార్మికుల సంఘం పిలుపుమేరకు రేపు ఒక్కరోజు జరగబోయే గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సహకరించాలని మండల అధ్యక్షులు లతీఫ్, ప్రధాన కార్యదర్శి అశోక్ లు బయ్యారం ఎంపీడీఓ కి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని మరియు జీ.వో నెంబర్ 51 రద్దు చెయ్యాలని కోరుతూ మన భవిష్యత్తు కోసం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికులందరూ రేపు10 గంటలకు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే దీక్షలో పాల్గొననున్నారు. మన సమస్యలు పరిష్కారం కావాలంటే మనందరం కలిసి పోరాటం చేసి సాధించుకోవాలని, సర్పంచ్ ఎన్నికల తర్వాత మన జీవోలు అమలుకానివ్వరని, మన బతుకులు మారాలంటే పోరాటం చేయాల్సిందేనని బయ్యారం మండలంలో ఉన్న 29 గ్రామ పంచాయతీల సిబ్బంది కదిలితే మన హక్కులు మనం సాధించుకోవచ్చని అన్నారు. కార్మికులందరూ సకాలంలో దీక్షకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బయ్యారం జగ్గుతండా జిపి కార్మికులు ఆదిశేషులు, కావుటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి




### - సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి

కురవి నవంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో క్షేత్ర స్థాయిలో పారదర్శకత పాటించి అర్హులైన పేదలకు లబ్ధిచేకూర్చాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు . మంగళవారం సిపిఐ కురవి గ్రామ కౌన్సిల్ సమావేశం పార్టీ కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూంలో ఇళ్లలో జరిగిన అవకతవకలుగా కాకుండా, కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీల పేరుతో ఏకపక్ష ఎంపిక చేయకుండా,గ్రామసభలు నిర్వహించి అధికారులే లబ్ధిదారులను ఎంపికచేసి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని, డిసెంబర్ 25 నుండి పార్టీ శతజయంతి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న గ్రామ కార్యదర్శి తురక రమేష్ దూది కట్ల సారయ్య నిలుగొండ నాగేశ్వరరావు బొల్లం ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం చేసే విధానాలను మానుకోవాలి

### ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి చీకటి ఉపేందర్

కేసముద్రం,నవంబర్5, మేజర్ న్యూస్ (సూర్య):టీపీటీఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ ,ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు , సమస్యల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి చీకటి ఉపేందర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ బదిలీలు, నియామకాలు,ప్రమోషన్లు జరిగిన ప్రతి సందర్భంలో అప్రకటిత రేషనలైజేషన్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్న ఈ ప్రభుత్వం ప్రతి తండా లో ఒక బడి కచ్చితంగా ఉండేలా చూస్తామని చేసిన వాగ్దానాన్ని మరిచిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు పేద ,బడుగు ,బలహీన వర్గాల పిల్లలని వీటిని మూసి ఆ పిల్లలకు అన్యాయం చేయొద్దని హితవు పలికారు. ఇటీవల నిర్వహించిన బదిలీలు, నియామకాల్లో సైతం పిల్లలు తక్కువ ఉన్న పాఠశాలకు ఎక్కువ ఉపాధ్యాయులని ,పిల్లలు ఎక్కువగా ఉన్న పాఠశాలకు తక్కువ ఉపాధ్యాయులను కేటాయిస్తూ అస్తవ్యస్తం చేసిందన్నారు. పెండింగ్ లో ఉన్న ఐదు డి ఏ లో ఒకటి మాత్రమే ప్రకటించిన ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు , ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన ఏరియర్స్ ని వాయిదాలలో చెల్లిస్తామని అనడం దారుణం అని అన్నారు . జిపిఎఫ్ లో



దాచుకున్న డబ్బులను ఉపాధ్యాయులు తమ అవసరాలకు తీసుకుందామని అప్లై చేసుకుంటే సంవత్సరాలు గడిచినా రావడం లేదని వాపోయారు. ప్రభుత్వం ఈ సమస్య లను పరిష్కరించడం తోపాటు తక్షణమే పి ఆర్ సి ని అమలు చేయాలని ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ,ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కార్యదర్శులు వీసం నరసయ్య , ప్రణయ్ , శ్రీనివాస్ ,పూర్వ బాధ్యులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ గా పనిచేసి బదిలీపై వెళుతున్న భూక్య పూల్ చంద్‌కు ఘన సన్మానం

### విద్యారంగంలో ఆయన చేసిన కృషి ఎనలేనిది

### ఇలాంటి ఎంఈఓ ఆధ్వర్యంలో పనిచేసినందుకు సంతోషంగా ఉంది

### భవిష్యత్తులో వారు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్న ఉపాధ్యాయులు

### పూల్ చంద్ అందించిన సేవలకు, హర్షం వ్యక్తం చేసిన పలు ఉపాధ్యాయ సంఘాలు

బయ్యారం నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): బయ్యారం మండలంలో సుదీర్ఘ కాలం పాటు ఎంఈఓ గా విధులు నిర్వహించి బదిలీపై ఖమ్మం జిల్లాకు వెళుతున్న పూల్ చంద్ కి మండల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి పి దేవేంద్ర చారి సమక్షంలో ఘనంగా సాలువాలు పూలదండలతో సన్మానించారు. మెమొంటోలు అందించి అభినందించారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని ఎనిమిది మండలాలలో సుదీర్ఘకాలం మండల



విద్యాశాఖ అధికారిగా సేవలందించి విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, వారిని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు భద్రు, బాలు,రూప్లా, లింగ్యా,రాంజీ,కిషన్, మోహన్,రవీందర్, వెంకన్న,ఉప్పలయ్య, గాయత్రి, కృష్ణ, భాస్కర్, బావుసింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగరాజు,%+%.లక్ష్మణ్, కోటయ్య, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,ఎం ఆర్ సి సిబ్బంది రవి, మోహన్ తదితరులు పాల్గొన్నారు..

# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి



సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్

గార్ల నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్‌ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని గిరిప్రసాద్ భవనంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, రైతుభరోసా ద్వారా ఎకరాకు రూ.15 వేలు వాగ్దానాలను నిలబెట్టుకోవాలని, రెండు పడకగదులను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని పదేళ్లకు పైగా పెండింగ్ లో ఉన్న కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని లేదంటే లబ్ధిదారులకు పథకాలు అందే పథకాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న రాగం రమేష్ కట్టెబోయిన భిక్షమయ్యా సోమనబోయిన శివ, కొటేశ్వరి సింగు రమేష్ దారవత్ వీరన్న భీముడు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సమగ్ర సర్వేను విజయవంతం చేయాలి

### ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్

పరకాల రూరల్ నవంబర్ 5 మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల జన గణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పట్టణాల్లో గ్రామాలలో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం పరకాల మున్సిపాలిటీ ఏడవ వార్డులో బీసీ కుల జన గణ పై వార్డు కౌన్సిలర్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ హాజరయ్యారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుల జన గణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను దిగ్విజయం చేయడానికి ప్రతి ఒకరు ఈ కార్యక్రమంలో పాలు




పంచుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి గారు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వీర్ల చిన్ని గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్యా యత్నం

## చికిత్స పొందుతూ మృతి



కేసముద్రం,నవంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య): అనారోగ్యంతో బాధపడుతూ కొమ్ము ముత్తమ్మ (63) అనే వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.మంగళవారం ఎస్ ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం... కేసముద్రం విలేజ్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీకి చెందిన మృతురాలు ముత్తమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలు ముత్తమ్మను చికిత్స నిమిత్తం మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందినట్లు ఎస్ ఐ తెలిపారు.మృతురాలి కుమారుడు అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## నాగేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు



నెల్లికుదురునవంబర్ 5 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలోమంగళవారం నాగేంద్రునికి పుట్టలో పాలు పోసి పూలు పండ్లతోవేద పురోహితులు చంద్ర ప్రకాష్ మంత్రోచ్ఛరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ నాగులచవితి పర్వదినాన ప్రతి ఒక్కరు నాగేంద్రుని పూజించిఆ స్వామి కృపకు పాత్రులు అవుతారని అన్నారు.నాగుల చవితి నాడుపుట్టలోపాలు పోయడం వల్ల నాగసర్ప దోషాలు కలుగుతాయని ప్రజలందరి విశ్వాసమనిఅన్నారు.మంగళవారం కావడంతో కోరిన కోరికలు తీర్చేప్రసన్నాంజనేయ స్వామిని,నాగేంద్ర స్వామి దర్శించుకుని భక్తులు పునీతులయ్యారనిఅన్నారు.స్వామినిదర్శించు కున్న వారిలోశీలం సోమయ్య,కారోబార్ నల్లబెల్లి రవి,బీరవెల్లి సురేందర్ రెడ్డి,బంధారపు వేణుగోపాల్,సింగరంనాగేంద్రప్రసాద్,స్వర్ణలత దంపతులు తదితరులు ఉన్నారు

## నేటి నుండే ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే ప్రారంభం

శాయంపేట, నవంబర్ 5, ( సూర్య న్యూస్ ) : నేటి నుండి ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రారంభిస్తారని గ్రామ పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ తెలిపారు. గ్రామంలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే లో ప్రతి ఇంటి యజమాని సర్వేకు కావలసిన కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు,రేషన్ కార్డులు, భూమి పట్టా పాస్ బుక్ వంటి ధ్రువీకరణ పత్రాలను అందుబాటులో ఉంచుకొవాలని,సర్వే చెయ్యడానికి వచ్చిన ఎన్యుమరేటర్ కు వాటిని చూపించాలని అన్నారు. గ్రామం నుండి ఎవరైనా వలసవెళ్లిన వారు ఉంటె ఇంటి ప్రక్కన ఉన్నవారు వారికీ కూడ సమాచారం అందించాలని కోరారు.

# మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ చర్యలు





వరంగల్ ప్రతినిధి నవంబర్5 మేజర్ న్యూస్(సూర్య)కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు బృందాలు మంగళవారం ఖిలా వరంగల్ మండలంలోని దత్తత గ్రామాలైన తిమ్మాపూర్,అల్లిపూర్ గ్రామాల్లోనీ మొక్క జొన్న పంటలలో క్షేత్ర స్థాయి సందర్శనలను నిర్వహించారు.ఈ సందర్శనలో భాగంగా డా. రాజు సస్య రక్షణ శాస్త్రవేత్త మొక్క జొన్న పంటలో వచ్చే కత్తెర పురుగు ఉధృతి ని రైతులు గమనించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు.కొంత మంది రైతులు ఇప్పటికే మొక్కజొన్న పంట విత్తుకోగా పంట 10-15 రోజుల దశలో ఉంది ఈ దశలోనే కత్తెర పురుగు ఆశించి నష్టపరచడం మొదలు పెడుతుంది అన్నారు.కావున రైతులు జాగ్రత్తగా ఉండి సమయానికి అనుగుణంగా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ పురుగు నివారణకు రైతులు సామూహికంగా సస్య రక్షణ చర్యలు పాటించాలి.ఈ కత్తెర పురుగు నివారణకు రైతులు ఎకరానికి 5 లింగాకర్షక బుట్టలు అమర్చుకుని రెక్కల పురుగుల ఉధృతి గమనిస్తూ ఉండాలి,పంట తొలి దశలో గ్రుడ్ల సముదాయాన్ని ఏరి నాశనం చేయాలని రైతులకు తెలిపారు.అలాగే వేప నూనె 1500 %జూజూఎ%ఏ 5 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నపుడు రసాయనిక పురుగు మందులు అయినటువంటి ఏమమెక్టిన్ బాంజోయేట్0.4 మిల్లీ లీటర్లు లేదా స్పినోటారమ్ 1 మిల్లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు తెలిపారు.

# మొగుళ్ళపల్లి లో పర్యటించనున్న ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్ళపల్లి నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) మొగుళ్ల పల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడంతో పాటు , ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రారంభోత్సవంతోపాటు పలు శుభకార్యాల్లో పాల్గొనేందుకు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం మండలంలో పర్యటించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి తెలిపారు.కావున మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

# మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి తరలి రావాలి




తొర్రూర్ నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి భారీగా తరలిరావాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7న (గురువారం) జరిగే నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కొండా సురేఖ, ధనసరి సీతక్క, ప్రభుత్వ ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, విశిష్ట అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్,వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి లు హాజరవుతున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా మండలంలోని కంటాయపాలెం,చీకటియపాలెం గ్రామాల్లో రూ.18 కోట్ల నిధులతో బ్రిడ్జిల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి స్థానికులు,రైతులు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసి డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష,మాజీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి, మహిళ నాయకురాలు వెలుగు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలకు ప్యాడి క్లీనర్, ఎలక్ట్రానిక్ కాంటాను అందజేసిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

కేసముద్రం,నవంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని మరిపెడ మండలం తాళ్లఊకల్ , చిన్న గూడూరు మండలం గుండంరాజుపల్లి గ్రామాలలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తాడిపత్రిలు, వడ్ల తేమ కొలుచు తేమయంత్రము, వడ్లను శుభ్రపరచు ప్యాడీక్లీనర్,ఎలక్ట్రానిక్ కాంటాను అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఓలం రమేష్, కొట్టం రాము, రైతు ప్రతినిధి బొబ్బల యాకూబ్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్ ,జిల్లా మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కే. అమరలింగేశ్వరరావు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులందరూ ఐకమత్యముగా ఉండి సమస్యలు సాధించుకోవచ్చు



## -గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్5,మేజర్ న్యూస్ (సూర్య): ఉద్యోగులందరూ ఐకమత్యముగా ఉన్నప్పుడే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలు సాధించుకోవచ్చని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ కార్యవర్గము ఎన్నికలు డి ఆర్ఎస్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 33 జిల్లాలలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో సామరస్య పూర్వకంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరినీ అభినందించారు. ముఖ్యమంత్రి తో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మార్చి నెల వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనందున మార్చి నెల వరకు ఉద్యోగులు అర్థం చేసుకోవాలని సూచించడం తో ఉద్యోగుల సమస్యలపై మార్చి నెల వరకు వేచి చూడాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఉద్యోగుల సమస్యల పైన రాజీలేని పోరాటం చేసేందుకు వేనకంజ వేసేది లేదని ఆయన పేర్కొన్నారు. కార్యవర్గ ఎన్నికలలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా మహ్మద్ రఫీక్ కార్యదర్శిగా కొప్పు ప్రసాద్ అసోసియేట్ ప్రెసిడెంట్ గా వేల్పుల శ్రీనివాస్, కోశాధికారిగా రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ జగదీశ్వర్ వేముల సురేష్, కృష్ణవేణి, జాయింట్ సెక్రటరీగా సదానందం, తిరుపతిరెడ్డి, డాక్టర్ ప్రియదర్శిని, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సోములాల్, పబ్లిసిటీ సెక్రటరీగా రాజేంద్రప్రసాద్, ఆఫీస్ సెక్రటరీగా గణేష్, కల్చరల్ సెక్రటరీగా సంజీవ, స్పోర్ట్స్ అండ్ గేమ్ సెక్రటరీగా మున్వర్ బేగ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు గా వీరన్న, శ్రీనివాస్, అప్సర్ భాష, జ్యోత్స్న ఎన్నికయ్యారు.సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్, కోశాధికారి ఉపేందర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ మోహన్ రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, ఎన్నికల అధికారులు వేలాద్రి రాకేష్ రెడ్డి, కిరణ్ మహబూబాద్ ఎమ్మార్వో భగవాన్ రెడ్డి డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్ మహబూబాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర ఈసీ మేంబర్ చారి, కృష్ణార్జునరావ్ లవరము, ఎల్లయ్య, రవీందర్రావు వివిధ శాఖల గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.



# అసౌకర్యాల మధ్యన క్రీడా పాఠశాల



కొత్తగూడ, నవంబర్ 05(మేజర్ న్యూస్( సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాలలో వసతులు కల్పించడంలోఉపాధ్యాయులు విఫలమయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం ఆందోళన చేశారు. తమ పిల్లలను చూసేందుకు బాదావత్ కోటేష్, భూక్య మంగీలాల్, బాదావత్ లింగయ్య, గుగులోతు రాజు, భూక్య రాజు పాఠశాలకు వచ్చారు. ఈ క్రమంలో తమకు సరిగా భోజనం పెట్టడం లేదని, తాగునీరు రావడం లేదని, మరుగుదొడ్ల నిర్వహణ చేపట్టడం లేదని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో వారు ఉపాధ్యాయులను నిలదీసి ఆందోళనకు దిగారు. విద్యార్థులకు కనీసం కడుపునిండా భోజనం పెట్టడం లేదని ఆరోపించారు. ఇంత జరుగుతున్న ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్లు మాత్రం ఎలాంటి సమాధానం చెప్పకుండా తమ పనులు తాము చేసుకోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ స్పందించి ఉపా ధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# టిఆర్ఎస్ మొదటి తరం నాయకుడు మృతి





ధర్మసాగర్ నవంబర్ 5 (మేజర్ న్యూస్)బీ టిఆర్ఎస్ పార్టీ మొదటి సారి నాయకుడు రాయల రాజయ్య మృతిపట్ల రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం డాక్టర్ రాజయ్య ధర్మసాగర్ లోని రాయుల రాజయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఇవాళ అర్పించారు. సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. కుటుంబ సభ్యులు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని ఆయన సూచించారు. డాక్టర్ రాజయ్య వెంట మాజీ కూడా డైరెక్టర్ ఆకుల కుమార్, ధర్మసాగర్ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కర్ర సోమిరెడ్డి, యువజన నాయకుడు బొడ్డు బాలు, ధర్మసాగర్ మండల కోఆర్డినేటర్ లాల్ మొహమ్మద్,బొడ్డు. ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న క్వారీ కార్మికులు



### నిబంధనలు అమలు చేయకుండా కార్మిక చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్న క్వారీ యజమాన్యాలు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు ఎఐసిటియు నాయకుల ఫిర్యాదు

కేసముద్రం, నవంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రానైట్ క్వారీలు, కంకర క్రషర్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా యాజమాన్యాలు వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఎఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ లు ఆరోపించారు. క్వారీ, క్రషర్ కార్మికుల సమస్యలపై మహబూబాబాద్ లో మంగళవారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కేసముద్రంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న క్వారీలు, క్రషర్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితిని తెలుసుకునేందుకు ఈనెల 3, 4 తేదీల్లో మా కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఈ సర్వేలో కార్మికులకు మూడు నుంచి ఆరు నెలల వేతనాలను క్వారీ యాజమాన్యాలు ఇవ్వడంలేదనే విషయాన్ని గుర్తించినట్లు వారు ఆరోపించారు. ఆరు నెలలుగా వేతనాలు లేకుండా కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు. క్వారీలో పని వదిలిపెట్టి వెళితే బకాయి ఉన్న వేతనాలు ఇవ్వకపోవడంతో నెలల తరబడి వేతనాలు ఇవ్వకున్నప్పటికీ అలాగే క్వారీల్లో పనిచేయాల్సిన దుస్థితి కార్మికులకు నెలకొందని చెప్పారు. అలాగే కార్మిక చట్టాలను క్వారీల్లో, క్రషర్ మిల్లుల్లో అమలు చేయడంలేదని అన్నారు. కార్మికులకు నియామకపత్రాలు ఇవ్వడంలేదని, క్వారీలో మేస్త్రీ, జాకీ విధానాలను అమలు చేస్తూ కార్మికులకు రావాల్సిన ప్రయోజనాలను అందకుండా యాజమాన్యాలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. జాకీల పేరుతో దినసరి కూలీలుగా పరిగణిస్తూ ఏళ్ల తరబడి కార్మికులతో వెట్టిచాకిరీ చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, బీమా సదుపాయాలను అమలు చేయడంలేదని తెలిపారు. సెలవు రోజుల్లోను అదనపు పనిని చేయిస్తూ శ్రమదోపిడీ చేస్తున్నట్లు ఆరోపించారు. కార్మికుల శ్రమను దోచుకుంటూ యాజమాన్యాలు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నప్పటికీ కార్మికులకు మాత్రం వేతనాలు సకాలంలో ఇవ్వకపోవడంతో పండుగలకు కూడా పస్తులుంటున్న దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రానైట్ క్వారీల్లో, క్రషర్ మిల్లుల్లో కార్మికులకు ప్రతీ నెల వేతనాలను చెల్లించే విధంగా, చట్టాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

### చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ చేసిన మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మి నారాయణ



కొత్తగూడ, నవంబర్ 05 (మేజర్ న్యూస్ (సూర్య )జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్ ను మండల విద్య వన రుల కేంద్రం లో మంగళ వారం రోజున ఆవిష్కరణ చేసిన కొత్తగూడ విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ,జడ్పీ ఎచ్ యస్ ఓటాయి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆరోజు రమాదేవి మేడం, జెవివి మండల అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబ య్య, మొలకం వీరా స్వామి యస్ ఏ సోషల్ యు పి యస్ వేలుబెల్లి, పున్నం కొమురయ్య యస్ ఎ హింది,బిట్ల శ్రీనివాస్ ఐఆర్టీసి,చిద్రాల సరిత ఏం ఆర్సిఓ పాల్గొనగా.ఈ సందర్బంగా జె వి వి మండల అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబయ్య మాట్లాడుతూ.. అన్ని యాజమాన్యల కింద పనిచేసే ఉన్నత పాఠశాల ల 8,9,10 వ, తరగతుల విద్యార్థులు ఈ నెల 7వ తారీఖున జరిగే పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షను విజయవంతం చేసే విధం గా ఆయాపాఠశాలప్రధానోపాధ్యాయులు మరియు సైన్స్ ఉపాధ్యాయులు చొరవ చూపాలని కోరారు.

# అక్కపల్లి గూడెంలో కేంద్ర బృందం పర్యటన





స్టేషన్ ఘనపూర్, నవంబర్5,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం అక్కపల్లి గూడెం గ్రామంలో జరిగిన జాతీయ ఉపాధిహామీ పనులు,సామాజిక పింఛన్ల అమలుపై పరిశీలన కొరకు కేంద్రం బృందం ప్రతినిధులు జెన్నీ లారెన్స్,జూబైల్ కీయూస్ ఆధ్వర్యంలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్బంగా ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన చెక్ డ్యాముల నిర్మాణం,కమ్యూనిటీ సోక్ ఫీట్స్,జమాయిల్ మొక్కల పెంపకం,సీసీ రోడ్లు మొదలగు వాటిని పరిశీలించారు. గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను సైడ్ డ్రైనేజి కాలువలను పరిశీలించారు.అనంతరం ఉపాధి హామీ కూలీల డబ్బులు చెల్లింపు విషయాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు.అలాగేసామాజిక పించన్ల అమలుపై లబ్ది దారులను అడిగి తెలుసుకున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ఏపీడి చంద్ర శేఖర్,ఎంపీడీఓ విజయశ్రీ,ఇంచార్జ్ ,ఏపీవో ప్రేమయ్య,మాజీ సర్పంచ్ కడుదుల జ్యోతి నర్సీ రెడ్డి, పంచాయతి కార్యదర్శి అవినాష్, టీఏలు సునీత, జాంబ,స్వరూప,ఫీల్డ్ అసిస్టెంట్ మందపురం కవిత ఎల్లగౌడ్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జరిగే ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య.



కొత్తగూడ నవంబర్ 05 (మేజర్ న్యూస్ (సూర్య)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్రకుటుంబ సర్వేలో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. ఈ సందర్భంగా వజ్జ సారయ్య మాట్లాడుతూ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు నేటి నుండి జరిగే సమగ్ర కుటుంబ సర్వే (కుల గణన) సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో కాంగ్రెస్ శ్రేణులు తప్పకుండా పాల్గొని అధికారులతో సహాయక చర్యలు అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన అనేది ప్రజల స్థితిగతుల పై మెగా హెల్త్ చెకప్, సామాజిక ఆర్థిక, కుల సర్వేతో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత అందించాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వం నిర్ణయంతీసుకుంది.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ, 500 రూపాయలకే గ్యాస్, 10 లక్షలు వరకు ఆరోగ్య శ్రీ,200 యూనిట్ల కరెంట్ బిల్,ఇందిరమ్మ ఇండ్లు,ప్రభుత్వం విద్యార్థులకు డైట్ ఛార్జ్ లు పెంచిన విషయం ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల కాంగ్రెస్ నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు , వార్డ్ మెంబర్లు, మాజీ చైర్మన్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరూ మీ గ్రామాలలో జరిగే సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### గడ్డిమందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



స్టేషన్ ఘనపూర్,నవంబర్ 5,మేజర్ న్యూస్(సూర్య):మద్యం తాగవద్దని మందలించారని మనస్తాపంతో గడ్డి మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.సీఐ వేణు తెలిపిన వివరాల ప్రకారంపైన తెలిపిన గ్రామానికి చెందిన ఆకుల నర్సయ్య (56) అనే వ్యక్తి మద్యానికి బానిసై రోజు మద్యం తాగుతుండేవాడు.ఈ క్రమంలో మృతుడు ఈ నెల 3 వ తేదీన చిత్తుగా తాగివచ్చి ఆ మత్తులో అదే రోజు రాత్రి తన భార్య రమను ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టాడు.అందుకు మృతుని భార్య రమ,కొడుకు రాజేష్ లు తాగి వచ్చి ఎందుకు తిడుతున్నావు అని మృతున్ని మందలించారు.ఈ విషయాన్ని మనసులో పెట్టుకుని మనస్తాపంతో నర్సయ్య 4 వ తేదీన తన వ్యవసాయ క్షేత్రం వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.విషయం తెలుసుకున్న బంధువులు బాధితున్ని 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం కు తరలించారు. బాధితుడుచికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుసీఐ తెలిపారు.

### బైక్ ఢీ కొట్టుకొని పలువురికి గాయాలు



పర్వతగిరి (నవంబర్ 5 )సూర్య న్యూస్ వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని బైపాస్ రోడ్ లో రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన నాల్లం రవి కొత్తూరుకు వెళ్తున్నాడు .అదే సమయంలో కల్లెద నుండి మరో బైక్ పై చింత నెక్కొండకు చెందిన ఇద్దరు వ్యక్తులు వెళ్తుండగా రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొట్టుకున్నాయి .ఈ ఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు

## బాధిత కుటుంబాలకు అండగా ఉండి భరోసానిస్తా



### - మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల నవంబర్ 05 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని పలు బాధ్యత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. మంగళవారం మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొడగాని ప్రభాకర్ ఎడమ కాలు యొక్క మోకాలి భాగానికి శస్త్ర చికిత్స జరగగా, అదే గ్రామానికి చెందిన కొడగాని కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఇరువురిని పరామర్శించి అధైర్య పడవద్దని ధైర్యాన్ని చెప్పారు. అదే గ్రామానికి చెందిన నంగునూరి సురేష్ కుమారుడు, అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ చిందు యక్షగాన కళాకారుడు గడ్డం వెంకటయ్య, పార్టీ కార్యకర్త సోమయ్య, రామరాజుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఉప్పునూతల ఆనంద్, చిన్నమడూరు గ్రామానికి చెందిన మండల యూత్ ప్రధాన కార్యదర్శి కాముని నరసింహాస్వామి మాతృమూర్తి లలిత మరణించగా, కడవెండి గ్రామానికి చెందిన మండల సీనియర్ నాయకులు తల్లి కాడబోయిన లచ్చమ్మ ఇటీవల మరణించగా బాధిత కుటుంబాలను వేరువేరుగా సందర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాజీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ అలకుంట్ల యాదగిరి జోగు సోమనర్సయ్య కూతాటి నరసింహులు అనంతోజు కృష్ణమూర్తి ఎండి మజార్ భాషా మల్లిపెద్ది శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక రత్నాకర్ రెడ్డి తాటిపెళ్లి మహేష్ వర్రె మధు వంగ అర్జున్ పార్టీ ముఖ్య నాయకులు వివిధ గ్రామ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఖిలావరంగల్ కోట రోడ్‌లో ఎస్‌బిఐ బ్యాంక్ ను ప్రారంభించిన సిజెఎం



వరంగల్ ప్రతినిధినవంబర్5 మేజర్ న్యూస్(సూర్య)ఖిలా వరంగల్ కోట రోడ్ లో ఎస్ బి ఐ బ్యాంక్ ను ప్రారంభించిన చీఫ్ జనరల్ మేనేజర్(సిజెఎం) (హైదరాబాద్ ఏరియా )రాజేష్ కుమార్.భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన చీఫ్ జనరల్ మేనేజర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖిలవరంగల్ కోట రోడ్డు లో నూతన ఎస్ బి ఐ శాఖను ప్రారంభించామని ఖాతా దారులు,పలువురు గమనించి ఎస్ బి ఐ సేవలు పొందగలరు అని తెలిపారు.మొత్తం వరంగల్ ఉమ్మడి జిల్లాలో 186 శాఖలు సేవలందిస్తున్నాయని గుర్తు చేశారు.కేవలం వరంగల్ జిల్లాలో 49 శాఖలు ఉన్నాయని అందులో రైతు రుణాలు,ముద్ర లోన్స్ అందిస్తున్నామని అలాగే విశ్వకర్మ లోన్ లను కూడ అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.ప్రపంచంలో 5 స్థానంలో ఎస్ బి ఐ సేవలు ఉన్నాయని తెలిపారు.అలాగే సైబర్ నేరాల పెరుగుతున్న క్రమంలో ఖాతా దారులు అప్రమత్తంగా ఉండాలని,సైబర్ నేరాల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఏర్పాటు చేశాము అని తెలిపారు.ఖాతా దారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా యోనో ద్వారా యూపీఐ సేవలను కూడ అందిస్తున్నాము అని తెలిపారు.ఈకార్యక్రమంలోబ్యాంక్అధికారులు,సిబ్బంది,పలువురు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాలి






## -ఎస్ఐ సృజన్ కుమార్

దేవరుప్పుల నవంబర్ 05 (మేజర్ న్యూస్ సూర్య):సైబర్ నేరాలపై ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాలని దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ అన్నారు. దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. సైబర్, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే వర్క్ ఫ్రం హోం అంటూ కొందరు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, యువత తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఓటీపీ, సీవీవీ నెంబర్లు, పాస్వర్డ్ ఎవ్వరికి తెలియజేయరాదు అని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మీ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని మైనర్లు వాహనాలు నడపరాదని అలా జరిగినచో తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని నూతన చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల యొక్క సమస్యలను కూడా అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కల్లూరి జితేందర్ రెడ్డి ఏఎస్ఐ సదానందం పోలీస్ సిబ్బంది, కళాశా అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే ప్రశ్నించడం నేర్చుకోవాలి






ధర్మసాగర్ నవంబర్ 5( మేజర్ న్యూస్)బీ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ ప్రశ్నించడం నేర్చుకోవాలని చెకుముకి సంబరాలు ఇన్చార్జ్ ధర్మ ప్రకాష్ కోరారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం గోడప్రతిని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.జన విజ్ఞాన వేదిక సంస్థ ఆధ్వర్యంలో సామాన్య ప్రజానీకంలో శాస్త్రీయ ప్రచారం చేస్తూ రాజ్యాంగం నిర్దేశించిన దృక్పథాన్ని ప్రజలు అలవర్చుకునే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసిందుకై ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి ప్రశ్నించే తత్వాన్ని, విద్య పట్ల ఆసక్తిని, పరిశీలన శక్తిని పెంపొందించుకొని శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకునే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన కోరారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకై పాఠశాల స్థాయిలో నవంబర్ 7న మండల స్థాయిలో నెంబర్ 11న జిల్లాస్థాయిలో నవంబర్ 28న రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 14 15 16 తేదీల్లో వివిధ అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులకు రాత క్విజ్ ,ఆక్టివిటీ ,విజువల్ క్రియేటివిటీ ,ఎక్స్పెరిమెంటల్, రాపిడ్ ఫైర్ లాంటి రౌండ్స్ తో పాటు స్టేజ్ క్విజ్,నవీన శాస్త్ర సాంకేతిక అంశాలపై సెమినార్లను విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు .శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ఆకాశ దర్శనం, సైన్స్ ఎగ్జిబిషన్,మ్యాజిక్ మిరాకిల్స్ ఎక్స్పోజర్ సాంస్కృతిక కార్యక్రమాలు క్షేత్ర సందర్శనలు, ప్రతిభాపాటవ పోటీలు, సైన్స్ కార్నివాల్, ఇస్రో ప్రదర్శనలు ఇలా అనేక రకమైన అంశాలను ఈ సంబరాల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు చూపించినట్లు వారు తెలిపారు. వ్రాత పరీక్షల పోటీలపై ఇప్పటికే ఆయా పాఠశాలకు ప్రశ్నాపత్రాలు పంపడం జరిగిందని మండలంలోని ఏదైనా పాఠశాలకు ప్రశ్న పత్రాలు అందని పక్షంలో 9989732423 ఫోన్ ద్వారా సంప్రదించి ప్రశ్నపత్రాలను పొందవచ్చని ఆయన తెలిపారు. మండల స్థాయి పోటీలు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో, జిల్లాస్థాయి పోటీలు ఉనికి చర్ల లోని ప్రైవేట్ పాఠశాలలో, రాష్ట్రస్థాయి పోటీలు ఆదిలాబాద్ లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.